నేటి దినపత్రిక
సూర్య
సోమవారం
12 ఫిబ్రవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# భూ కబ్జాలు చేస్తే ఊరుకోను

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటా: ఆర్యవైశ్య ఆరామక్షేత్రాన్ని ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బాలినేని





ఒంగోలు, మేజర్‌న్యూస్ : భూ కబ్జాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మాజీ మంత్రి, శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని శ్రీనివాస థియేటర్ దగ్గర ఆర్యవైశ్య ఆరామక్షేత్రాన్ని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. బాలినేని మాట్లాడుతూ తక్కువ సమయంలో ఆరామక్షేత్రాన్ని అద్భుతంగా నిర్మించారని కొనియాడారు. ఈ ఆరామ క్షేత్రాన్ని చూస్తుంటే హొటల్ లాగా ఉందని పేర్కొన్నారు. దీన్ని నిర్మించిన బిల్లర్ తిరుమలను బాలినేని అభినందించడమే కాకుండా సెలవాతో సత్కరించారు. ఆర్యవైశ్య నాయకులు నా దగ్గరకు వచ్చి ఆరామ క్షేత్రం కోసం స్థలం కావాలని అడగానే కార్పొరేషన్ అధికారులకు సమావేశంలో ఈ స్థలం మీకు ఇచ్చేలాగా తీర్మానం చేయమన్నారు. నగరంలో ఖాళీ స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయని తెలిసి సిట్ వేయమని ఆదేశించింది నేనే అని గుర్తు చేశారు. సొంత భూములు ఎవరు ఆక్రమించకూడదని, ఎవరైనా ఆక్రమిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కూడా ఆదేశించానన్నారు. పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి నా రాజకీయ జీవితాన్ని కూడా ఫనంగా పెట్టానని, చాలామంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారని, వాళ్లు ఎన్ని రకాలుగా మాట్లాడిన ఇళ్ల పట్టాలు అందిస్తామన్నారు. ఆరామ క్షేత్రానికి 10 లక్షల రూపాయలు విరాళం ఇస్తానని హామీ ఇచ్చానని, ఈ ఆరామ క్షేత్రానికి ఇస్తానన్న పది లక్షల రూపాయలు బాబూజీ మార్కెట్ కాంప్లెక్స్‌లో షాపు తగలబడిన వ్యాపారస్తుడికి ఈ పది లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వైద్య ఆరామ క్షేత్రానికి విరాళం అందజేసిన దాతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, పార్టీ నాయకులు కటారి శంకర్, ఘంటా రామానాయుడు, స్థానిక కార్పొరేటర్లు లక్ష్మీ పద్మావతి రంగారావు, చెల్ల తిరుమలరావు, తడవర్తి వాసు, అమర శ్రీనివాసరావు, చలువది బద్రి నారాయణ, మునగ వెంకట తిరుమలరావు, మిరియాల కృష్ణ, పరుచూరి రామస్వామి, దేవత వినోద్, కారం శెట్టి కిరణ్ ఆర్ఎస్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు శాండిల్య, చంద్రకళ, ఇంతిజర్, జడ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





## భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి అమ్మ ఆత్మార్పణ దినోత్సవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ‘అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శిద్దా లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. క్షేత్రంలో కొలువైన శ్రీ వాసవి అమ్మవారికి ఆదివారం ఉదయం పంచామృత, సుగంధ ద్రవ్యములతో అభిషేకం, విశేషంగా అలంకరణ, తదుపరి సామూహిక శ్రీలలితా సహస్ర నామ, అష్టోత్తర కుంకుమార్చన, నైవేద్యం, మహా మంగళ హారతి, మంత్ర పుష్పం, క్షమాప్రార్థన, తీర్థ, ప్రసాదములు వితరణ, తదుపరి అన్నప్రసాధ వితరణ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, వారి కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## జగన్ పాలనలో అరాచకం

### నిరుద్యోగులకు ఉపాధి ఎండమావేనే
### ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటులో నిర్లక్ష్యం
### పారిశ్రామిక పనుల్లో తీవ్ర జాప్యం: గరికపాటి

దర్శి మేజర్ న్యూస్.రాష్ట్రం లో జగన్ పాలనతో ప్రజలు విసుగు చెందరని ఆయన ను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు.దర్శి జనసేన పార్టీ కార్యాలయం లో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గరికపాటి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం యువత కు ఎండమావేనని, మైక్రో స్మార్ట్, మీడియం ఎంటర్ లో ఉద్యోగాలు రాలేదన్నారు. నిరుద్యోగులు ఎలాంటి ఉపాధి లేదన్నారు. రాష్ట్రం వీడి పోయినప్పటించి దొనకొండ పేరు మారు మోగిందన్నారు. దర్శి నియోజకవర్గం లో టిడిపి హయాంలో డ్రైవింగ్ స్కూల్ మంజూరు చేసారని కాని వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత దాని ని నిర్వీర్యం చేసారని అన్నారు. దేశం లో కేరళ లో ఇటువంటి స్కూల్ ఉందని, మన రాష్ట్రం లో వచ్చిన డ్రైవింగ్ స్కూల్ లో వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు.

## 27 రకాల పథకాలు రద్దు చేసిన జగన్: స్వామి





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: సింగరాయకొండ టిపినగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా ఎమ్మెల్యే స్వామి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలను వివిధ రకాలుగా జగన్‌రెడ్డి మోసగించారని ఆరోపిం చారు. జగన్ 27 రకాల పథకాలను రద్దు చేశారన్నా రు. అంబేద్కర్ విదేశీ విద్యను తీసేసి జగనన్న విదేశీ విద్యగా మార్చు కున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ నిధులను దుర్వినియోగం చేశారని, రేపు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు .

## సత్యేలి కృష్ణ ఆధ్వర్యంలో 70 కుటుంబాలు తెదేపాలో చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో బెస్తవారిపేట పట్టణానికి చెందిన సత్యేలి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో 70 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యేలి రంగయ్య, సత్యేలి కాశీ, చెక్కా సరస్వతీ, వీణా, బాదం కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, క్లస్టర్ ఇంచార్జ్ ముప్పూరి రామయ్య, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## కనిగిరిలో ఇండిపెండెంట్‌గా పోటీ: గంటా రమణయ్య

పామూరు, మేజర్‌న్యూస్: రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కనిగిరి నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రముఖ రియల్టర్ వైకాపా నేత గంటా రమణయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని గంటా క్యాంపు కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్‌తో ముచ్చటించారు. ఈ సందర్భంగా గంటా రమణయ్య మాట్లాడుతూ స్వచ్ఛమైన పాలన అందించేందుకు తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజవర్గ ప్రజలు తనను ఆదరించాలని కోరారు.

## తెలుగు సినీ సంగీత ధ్రువతార: ఘంటసాల



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: ఘంటసాల అద్భుత గాయకులని వారు తెలుగు చలనచిత్ర సంగీత జగత్తుకు భగవంతుడు ప్రసాదించిన వరమని ప్రజాకవి వైద్య విద్వాన్ డాక్టర్ శ్రీనివాస్ తెలియజేశారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన ఘంటసాల 50వ వర్ధంతి సభకు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఘంటసాల దాదాపు 100 పైచిలుకు సినిమాలకు సంగీత దర్శకత్వం వహించారని 10,000 పాటలకు పైగా గానం చేశారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ ఘంటసాల దేవదాసు, ప్రేమ్ నగర్, గుడిగంటలు, మూగమనసులు తదితర చిత్రాలలో అద్భుతంగా గానం చేశారని వారు విజయనగరం సంగీత కళాశాలలో ఎంతో కష్టపడి చదివారని అన్నారు. మర్రి మాల్యాద్రిరావు మాట్లాడుతూ ఘంటసాల దైవభక్తి దేశభక్తి ప్రణయ విరహ శృంగార గీతాలను అద్భుతంగా ఆలపించే వారని వారికి వారే సాటి అని ప్రశంసించారు .ఈ సభలో ఆదం షఫీ, ఎం కృష్ణ, ఎం జాకాబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, తదితరులు ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## నిజాంపట్నం నూతన ఎస్సై శ్రీనివాసరావు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల బదిలీలో భాగంగా నూతన ఎస్సై శ్రీనివాసరావు నిజాంపట్నం స్టేషన్లో ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు నిజాంపట్నం స్టేషన్లో విధులు నిర్వహించిన ఎస్సై రమేష్ బదిలీపై బాపట్ల జిల్లా పర్చూరు వెళ్లారు. కారంచేడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై శ్రీనివాసరావు తాజాగా నిజాంపట్నం వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనను కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల బదిలీలో భాగంగా నిజాంపట్నం రావడం జరిగింది అన్నారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీ నాయకులు మాకు సిబ్బందికి సహకరించాలన్నారు. స్టేషన్ పరిధిలో గల ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## భజన బృందాల సమ్మేళనం, మాతృమూర్తులకు సత్కారం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం గంగా పార్వతి సమేత శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో భజన బృందాల సమ్మేళనంలో ఉదయం పురవీధులలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.అనంతరం మాతృత్వంలో భాగంగా 95 సంవత్సరం దాటిన మాతృమూర్తులకు అలపర్తి వెంకట సుబ్బమ్మ, కోటికం సుబ్బరావమ్మకు భజన బృందాల సమ్మేళనం వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గోపాలం రవి మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయాలను అందరూ ప్రోత్సహించాలని కోరారు. భజన బృందాల సమ్మేళనంలో శ్రీ బ్రహ్మం వారి భజన మండలి ఆశోధివారిపాలెం, లలిత భజన సమాజం నరసాయపాలెం, అయ్యప్ప భజన సమాజం కొత్తపాలెం, శ్రీరామ భజన మండలి ఏటి కట్ట ఉప్పరపాలెం, కోదండరామ భజన మండలి జమ్ముల పాలెం వారు పాల్గొన్నారు.ఈ సమ్మేళనంలో బి. బాబు నాగేంద్ర,గురు స్వామి కోటికం సుబ్బారావు, అలపర్తి బ్రదర్స్,రజనీకాంత్, వక్కలగడ్డ శ్రీనివాసరావు, బండ్రెడ్డి రజని,బెజవాడ వెంకటేశ్వర్రావు, కె. మోహన్ రావు, లేళ్ల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీతో రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్ళింది: కుమార్ స్వామి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో రాష్ట్ర అభివృద్ధి 20ఏళ్లు వెనక్కి వెళ్లిందని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో మండలంలోని కనగాల, ఆరుంబాక పంచాయతీ యేమినేని వారి పాలెం గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు ఆదివారం ప్రారంభించారు. తెలుగుదేశం,జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో తో కూడిన కరపత్రాలును మండల నాయకులు ప్రజలకు పంచుతూ మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారని ఆయన అన్నారు. చంద్రబాబు వదిలిన మేనిఫెస్టో లోని పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎం.ఆర్.కె మూర్తి, ఉయ్యూరు శివకృష్ణ, మల్లాది రామకృష్ణ, ఆల రామకృష్ణ యాదవ్, షేక్ కరిముల్లా, ఉప్పాల సాంబశివరావు, నాగుల నరేంద్ర, ఆరంబాక టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె సాంబశివరావు, దాసరి రమణ మాస్టర్, ఈ ఊరి దుర్గాప్రసాద్, రావూరి అప్పయ్య, బడుగు ఫణి, గోగినేని వసుధ, ఉమ్మడి రాజేష్, తాతా సీతయ్య, కందుల వెంకటేశ్వర్లరావు, దివి శ్రీనివాసరావు, పి శ్రీనివాస్ రెడ్డి, వి శ్రీనివాసరావు, లచ్చి రామారావు, సుంటి కోటయ్య, వేము మోహన్ బాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మోదీ పథకాలు



నగరం, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక మండల పరిధిలోని ఏలేటిపాలెం, భట్టువారిపాలెం, జంగంలంక గ్రామాల్లో ఆదివారం మండల బీజేపీ నాయకులు పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పల్లెకు పోదాం బీజేపీ ఇన్‌చార్జి, జిల్లా మాజీ సెక్రటరీ, మహిళామోర్చా కొలగాని సునీత, స్థానిక మండల బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అంకెం శివనాగేశ్వరరావు, మండల జనరల్ సెక్రటరీలు వెంకటరావు, కోటేశ్వరరావు, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షుడుగా యాకత్‌అలీబేగ్, జిల్లా యువ మోర్చా మాజీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు వీడ్కోలు అభినందన సభ



రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమైనదని నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ అంబటి సత్య ప్రసాద్ అన్నారు. పట్టణంలోని నారాయణ హైస్కూల్లో ఆదివారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైనటువంటి మలుపు పదవ తరగతి తోనే ప్రారంభమవుతుందన్నారు. ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే పదో తరగతి కీలకమన్నారు. పదవ తరగతి తర్వాత ఆ విద్యార్థికి ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుందని, ఆ మార్గాన్ని తానే ఎంచుకోవాల్సినటువంటి పరిస్థితి ఉంటుందన్నారు. ఆనవాయితీగా పాఠశాల స్థాయిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి చదువుతూ పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థులను అభినందిస్తూ ఫేర్వెల్ పార్టీలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు 9వ తరగతిలో ఉన్నటువంటి విద్యార్థులకు దిశయన దేశం చేస్తూ వీడ్కోలుగా పలికేటటువంటి సందర్భం జీవితంలో మర్చిపోలేనిది అన్నారు. ఈ మేరకు విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏజీఎం వెంకటేశ్వరరావు, అకడమిక్ డీన్ ఫణి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ-జనసేన కూటమికే ప్రజల మద్దత్తు



రేపల్లె, మేజర్‌న్యూస్: టీడీపీ-జనసేన కూటమికే ప్రజల మద్దత్తు ఉందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంను ఆదివారం పట్టణంలోని 1వ వార్డులో పెద్ద ఎత్తున నిర్వహించారు. టీడీపీ-జనసేన నాయకులు ప్రతి ఇంటికి వెళ్ళి సూపర్ సిక్స్ కరపత్రాలు పంచుతూ మహాశక్తి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలు చమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సంక్షేమ పథకాల పేరుతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి గెలుపును ఎవ్వరు ఆపలేరన్నారు. బటన్ నొక్కి ప్రజలపై పన్నులు వేస్తూన్న ముఖ్యమంత్రి జగన్ ను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, పంతాని మురళీధరరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జిపి రామారావు, జివి నాగేశ్వరరావు, వెనిగళ్ల సుబ్రహ్మణ్యం కార్యకర్తలు మహిళలు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఉచిత వైద్య శిబిరాలు వల్ల ప్రజలు ఎంతగానో వైద్యం పొందుతున్నారని పెనుమూడి గ్రామ సర్పంచ్ దారం విజయ్ అన్నారు ఆదివారం ఉషా కార్తిక్ సెంటర్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ విజయ్ ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలలో వ్యవసాయ పనుల ఒత్తిడి వలన ఆరోగ్యం పట్ల కొంత ఏర్పడుతుందని దూర ప్రాంతాలకు వెళ్లి చూపించు కావాలంటే ఆర్థిక భారం అవుతుందని అలాంటి వారికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలు ఉపయోగించుకుని తమలో ఉన్న రోగాన్ని వైద్యులకు వివరించి వారి ద్వారా ఆరోగ్య సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సహకారంతో గ్రామంలో అంటు రోగాలు ప్రబలకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వైవి రావు మాట్లాడుతూ చిన్న వయసులోనే గుండె జబ్బులు బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరు ధూమపానం మద్యపానం కు దూరంగా ఉండాలని సూచించారు పని ఒత్తిడి మీద పడి ఆరోగ్యం అశ్రద్ధ చేయరాదని చిన్నచిన్న సమస్యలే ప్రాణాల మీదకు తీసుకు వస్తాయని ముందస్తుగా వైద్యుల సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

## జులై నాటికి ప్రభుత్వం ఏది వచ్చిన మా జీతాలు పెంచకుంటే మళ్లీ సమ్మె చేస్తాం: కామ్రేడ్ జె లలితమ్మ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: రానున్న జులై నెలలో అంగన్వాడీల వేతనాలు పెంచుతామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం రాబోయే ప్రభుత్వం జులై నెలలో అంగన్వాడీల జీతాలు పెంపుదల చేయకపోతే 42 రోజులు జరిగిన సమ్మె నుండి 43వ రోజు నుంచి సమ్మె ప్రారంభిస్తామన్నారు ఏఐటియుసి అంగన్వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె లలితమ్మ, బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా సమావేశం. ఈ సమావేశంలో లలితమ్మ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను ఏదైతే ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని లేని పక్షంలో సమ్మెకు కార్యరూపం రూపొందించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలియజేశారు . అనంతరం నూతన బాపట్ల జిల్లా అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కన్వీనర్ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కన్వీనర్ గా ఎస్ వాణిశ్రీ, కోకన్వీనర్ 1గా వి .ఎస్తేరు రాణి, కో కన్వీనర్2 గా జి నాగమల్లేశ్వరి ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ,వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్లి భాగ్యశ్రీధర్, ఏఐటియుసి కార్యదర్శి ముస్తఫా, బాపట్ల నియోజకవర్గం ఎఐటియుసి అధ్యక్షులు సన్నమూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 25లోపు సిఎం చేతుల మీదగా ఇళ్ల పట్టాలు పంపిణీ

- రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి 25 వేల మందికి పట్టాలు
- అగ్రహారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే బాలినేని




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 20 నుండి 25 లోపల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు అందజేస్తామని మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందజేసే కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. అధికారులతో కలిసి బాలినేని ఎన్. అగ్రహారం గ్రామంలో పర్యటించి రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేసే ఇలపట్టాలను పేదలకు అందిస్తామని రైతులకు తెలిపారు. బాలినేని రాక సందర్భంగా అగ్రహారం వాసులు, పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అగ్రహారం పోలేరమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. బాలినేని శ్రీనివాస రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఒంగోలులో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఒక కొలిక్కి వచ్చిందని, 25 వేల మందికి త్వరలోనే ఇళ్ల పట్టాలు అందజేస్తామన్నారు. రైతుల దగ్గర నుండి సేకరించిన భూములకు 80 శాతం మందికి డబ్బులు జమ చేయడం జరిగిందని మరొక రెండు రోజుల్లోనే మిగతా రైతులు ఎకౌంట్లో డబ్బులు వేస్తామని తెలిపారు. భూములను సంతోషంగా ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇళ్ల స్థలాల విషయంలో రాజకీయాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. మౌలిక వసతులు పూర్తిచేసి ఈనెల 20 నుండి 25 లోపల ముఖ్యమంత్రి చేతుల మీదగా ఇల్లు పట్టాలను అందజేస్తామన్నారు. రైతులకు డబ్బులు ఇవ్వరు కేవలం భరోసా పత్రాలు మాత్రమే ఇస్తారు, కాంట్రాక్టు పూర్తికాకుండానే బయట వ్యక్తుల పనిచేపిస్తున్నారని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. టిడిపి నాయకులు ఇంకొక అడుగు ముందుకు వేసి ఈ స్థలాలను కూడా ఇవ్వకుండా ఆపే విధంగా కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ఏమైనా తేడా వస్తే 75వేల మందితో డబ్బు తీసుకున్నానని ఆరోపిస్తున్నారని, ఒక రూపాయి తీసుకున్న నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గంగడ సుజాత, ఆర్డిఓ విశ్వేశ్వరరావు, కమిషనర్ జస్వంత్, తాసిల్దార్ సృజన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ మల్లికార్జునెడ్డి, కటారి శంకర్, గంట రామానాయుడు, బొట్ల సుబ్బారావు, తమ్మినేని మాధవి, సువర్ణ స్థానిక నాయకులు దేవరంపల్లి అంజిరెడ్డి, అడపాల రాము, సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 14న గుంటూరులో జరిగే సభను జయప్రదం చేయండి

- దళిత నేత నీలం పిలుపు -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అణగారిన వర్గాలపై ప్రభుత్వ అణచివేత, ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఈనెల 14న జరుగు అధిక జన మహా సంకల్ప సభను జయప్రదం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో ఈ సభ జరుగుతుందన్నారు. పేదరికం, అనచివేత, దోపిడీ సామాజిక న్యాయానికి నోచుకోని అధిక జనుల కోసం విజయ్ కుమార్ ఈ సభను ఏర్పాటు చేస్తున్నారన్నారు. 77 ఏళ్ల స్వాతంత్ర పాలనలో అగ్రకుల మనువాదుల పాలనలో అధిక జనులైన పేదలు ఆకలి, అవిద్య, ఆర్థిక దోపిడీ అధికారానికి దూరంగా అల్లాడుతున్నారన్నారు. అల్ప సంఖ్యాకులుగా ఉన్న అగ్రకుల మనువాదులు అధిక జనులైన వారిని రూపాయి బియ్యం పెన్షన్ల పేరిట మోసం చేస్తున్నారన్నారు. అధిక జనులు ఓట్లు వేసే యంత్రాలుగా మారిపోయి అగ్రకుల జండాలను మోసే ఎన్నికల కూలీలుగా మిగిలిపోయారన్నారు. అధిక జనుల్లో నెలకొన్న ఈ అసంతృప్తిని అస్పృశ్యతను అధికార దోపిడీని అగ్ర కులాల రాజకీయ వ్యాపారాన్ని ప్రత్యక్షంగా ప్రజలతో పంచుకోవడానికి రిటైర్డ్ ఐ ఏ ఎస్ విజయ్ కుమార్ 142 రోజులు 2729 కిలోమీటర్లు గ్రామాలు పట్టణాలలో పర్యటించాడన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆర్థిక అణచివేత దళితుల దోపిడీ తో అధికార సామాజిక వర్గం పెట్రేగి పోయిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర పేదలకు స్వేచ్ఛ లేదన్నారు. ఎస్సీ ఎస్టీలకు కూడా ప్రభుత్వంలో చదువుకోవడానికి స్కాలర్షిప్లు ఇవ్వడం లేదన్నారు. ఈనెల 14వ తేదీన ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగు అధిక జన మహా సంకల్ప సభ ను జయప్రదం చేయవలసిందిగా నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఒంగోలులోని దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయం వద్ద ఈ సభకు సంబంధించిన కరపత్రాలను మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు దేవరపల్లి రమణయ్య, పాలేటి శ్రీను, కోటేశ్వరరావు, కాకుమాని రవి, తదితరులు పాల్గొన్నారు.

# శాసన అధ్యయనానికి ఇలియట్ సేవలు శ్లాఘనీయం : చారిత్రక పరిశోధకులు డా. శ్రీనివాసులు




**చారిత్రక అంశాలు భవిష్యత్ తరాలకు దర్పణాలు**

**ఏకేయూలో ఘనంగా ముగిసిన మూడు రోజుల జాతీయ సెమినార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: శాసన అధ్యయనానికి ఇలియట్ సేవలు శ్లాఘనీయమని, నేటి పరిశోధకులకు ఎంతగానో మార్గదర్శకులుగా పని చేస్తాయని ప్రముఖ చారిత్రక శాసన పరిశోధకులు డాక్టర్ శ్రీనివాసులు కొండా పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ముగింపు సమావేశంలో కీలకోపన్యాసం చేసిన ఆయన ఇలియట్ తన జీవిత కాలంలో చారిత్రక శాసనాలను వెలుగులోకి తీసుకొని రావడానికి చేసిన కృషిని వివరించారు.చరిత్ర అనేది జీవం ఉన్న కళలాంటిదని, చారిత్రక అంశాలు అనేవి భవిష్యత్ తరాల వారికి దర్పణాలుగా నిలుస్తాయని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యురాలు టి. సుమతి అన్నారు. స్థానిక ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయంలో మూడు రోజుల నుంచి 48వ ఈ.ఎస్.ఐ, 42వ పి.ఎస్.ఎన్.ఐ ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సెమినార్ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి యూనివర్సిటీ చరిత్ర విభాగాధిపతి డాక్టర్ జి. సోమ శేఖర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈ.సి.మెంబర్ సుమతి మాట్లాడుతూ యూనివర్సిటీ ఏర్పడి కేవలం సంవత్సర కాలం అయినప్పటికీ, యూనివర్సిటీ అధికారులు, సెమినార్ నిర్వాహకులు భాద్యతాయుతంగా వ్యవహరించి మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సెమినార్‌ను దిగ్విజయంగా పూర్తి చేసిన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ మారెడ్డి. అంజిరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, సెమినార్ లోకల్ కార్యదర్శి, డీన్ డాక్టర్ డి.వెంకటేశ్వర రెడ్డి తదితరులను ఆమె హృదయ పూర్వకంగా అభినందించారు. సభాధ్యక్షుడు, ఏకేయూ చరిత్ర విభాగాధిపతి డాక్టర్ జి.సోమశేఖర మాట్లాడుతూ చరిత్ర అనేది భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. అంతేకాకుండా మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సెమినార్ కార్యక్రమాలు ముఖ్యంగా యువకులైన పరిశోధకులను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ.ఎస్.ఐ. ఎడిటర్ పి.ఎస్.నారాయణ మూర్తి మాట్లాడుతూ బాల్య దశలో ఉన్న ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయంలో మూడు రోజుల పాటు నిశ్శబ్దమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ జాతీయ సెమినార్ నిర్వహించిన స్థానిక కార్యదర్శి డాక్టర్ డి.వెంకటేశ్వరరెడ్డిని అభినందించారు. పి.ఎన్. ఎస్. ఐ. చైర్మన్ డాక్టర్ టి.ఎస్.రవి శంకర్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ బడ్డింగ్ యూనివర్సిటీ అయినప్పటికీ మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సెమినార్ కార్యక్రమాలలో ఎటువంటి అపశ్రుతులు లేకుండా నిర్వహించడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. అంతే కాకుండా 2024 - 25 సంవత్సరానికి ఈ.ఎస్.ఐ.కమిటీకి పాలక మండలి సభ్యునిగా ఏ.కే.యూ. డీన్ డాక్టర్ డి. వెంకటేశ్వర రెడ్డిని ఎంపిక చేసినట్లు సభికుల కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. విజయవంతంగా నిర్వహించిన త్రిమూర్తులు డాక్టర్ బి. రామ చంద్రా రెడ్డి, డాక్టర్ డి. వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కొండా శ్రీనివాసులు తదితరులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఏ.కే.యూ. డీన్, సెమినార్ లోకల్ కార్యదర్శి డాక్టర్ డి. వెంకటేశ్వర రెడ్డి వందన సమర్పణతో మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సెమినార్ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో మనసు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మన్నం. వెంకట రాయుడు, అవధానం. ఉమా మహేశ్వర శాస్త్రి, ఎం.వి. ఆర్.వర్మ,యేసు బాబు, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ వి. సూర్య కుమార్, శేష తల్ప సాయి,డాక్టర్ శివ నారాయణ, ఏ.కే.యూ. సి.ఈ. డాక్టర్ ఎం. జ్ఞానేశ్వర్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సమిష్టి పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలకు పరిష్కారం

**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు**




ఒంగోలు, మేజర్‌న్యూస్: సమిష్టి పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అన్నారు. ఏఐటియుసి ఒంగోలు నగర ముఖ్య కార్యకర్తల సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ డి సర్దార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కేవలం పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఈపాటికి జిల్లాలో పలు కార్మిక సంఘాల సమస్యలపై పోరాటం చేసి విజయాలు సాధించిన ఘనత ఏఐటీయూసీ దే అన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది అన్నారు. అనంతరం దేశంలో కార్మిక చట్టాల సాధనలో, హక్కుల సాధనలో ప్రముఖ పాత్ర పోషించింది అన్నారు. మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నారన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కార్మికులకు కనీస వేత చట్టం అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కందుకూరి సుభాన్ నాయుడు, సుబ్బారావు, రమణయ్య,రిమ్స్ కార్మిక సంఘం నాయకులు సుబ్బారావు, రమణయ్య, సిద్ధపతి, వీధి వ్యాపార సంఘం నాయకులు వి వీరాంజనేయులు, ఏ దానియేలు, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హనుమంతరావు, లైసెన్సు పోస్టర్స్ నాయకులు తిరుపతయ్య, ఎన్ నాగేశ్వరరావు, భవన నిర్మాణ సంఘం నాయకులు హరికృష్ణ, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు రావుఫ్, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆంజనేయులు, ఎల్ఐసి యూనియన్ నాయకులు బివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీ లోకి భారీగా చేరికలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెద్దపులుగు వారి పాలెం గ్రామానికి చెందిన వైసీపీ గ్రామ ఉప సర్పంచ్ నంగు పండు అంకమ్మ మరో 50 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు.బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏపూరి భూపతి రావు, పీట్ల వేణుగోపాల్ రెడ్డి,సాంబశివ రెడ్డి,శివా రెడ్డి,చలపతి రెడ్డి, గోపిరెడ్డి, సముద్రాల రెడ్డి,వెంకట రెడ్డి,స్వామి రెడ్డి,రామకృష్ణ రెడ్డి, నక్కల వెంకటస్వామి, షేక్ బాజి,పిట్ల వసంత రెడ్డి, పఠాన్,భోజీ రాజు, రఫీ,కరీముల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ భర్తకు పరామర్శ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన వారి పాలెం గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ భర్త జగ్గయ్య అనారోగ్యం కారణంగా బెంగళూరులో చికిత్స పొందుతూ ఈరోజు తమ గ్రామంలోని తన నివాసానికి రావడంతో ఆయనను ఎంపీపీ యారం వనజ, జిల్లా ప్రధాన కార్యదర్శి మందపాటి పరమానంద కుమా ర్, ఇసాక్, లక్ష్మారెడ్డి తదితరులు పరామర్శించారు. పార్టీ ,మేము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆకాక్షించారు.

## అమ్మ ఆశ్రమానికి ఆర్థిక చేయూత



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు వాస్తవ్యులు సింగరకొండ నాయి బ్రాహ్మణ అన్నదాన సత్ర అధ్యక్షులు జాగర్లమూడి వెంకటేశ్వర్లు అమ్మ ఆశ్రమం నూతన భవనానికి 10వేలు రూపాయలు సహాయం అందజేశారు. ప్రతిరోజు వృద్ధులకు అన్నదానం జరిపిస్తున్న ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు విజయలక్ష్మి దంపతులకు అభినందనలు తెలిపి పదివేల రూపాయలు వారికి అందజేశారు. అన్నదాన సత్రానికి అధ్యక్షులు అయ్యుండి ఇక్కడ వృద్ధులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పదివేల రూపాయలు సహాయం అందజేసిన వెంకటేశ్వర్లుకి ఆశ్రమం అధ్యక్షులు చందు దంపతులు ధన్యవాదాలు తెలియజేశారు.

# 40 కుటుంబాలు టీడీపీలో చేరిక



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఊళ్ళపాలెం, సోమరాజు పల్లి పంచాయతీ నుండి 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఊళ్లపాలెం పంచాయతీ దేవళంపల్లిపాలెం నుండి కొక్కిలిగడ్డ గోవిందు, సంకె రోశయ్య, కొక్కిలిగడ్డ వెంకటేశ్వర్లు, గొల్లపోతు శివాజీ, వెయ్యాల ఏడుకొండలు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గొల్ల పోతు బాలకోటమ్మ వీరికి చెందిన 10 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కొత్తపాలెం నుండి గంపల ప్రసాద్ రెడ్డి, రంగని వెంకటేశ్వర్ రెడ్డి, రంగని పోల్ రెడ్డి, బక్క పిచ్చిరెడ్డి, చిట్టా రామకృష్ణారెడ్డి, బక్క వెంకటేశ్వర్ రెడ్డి, గంపల వేణు రెడ్డి, మనం మణికంఠ రెడ్డి, మనం శ్రీకాంత్ రెడ్డి, మనం గంగాధర్ రెడ్డి, వీరికి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమరాజు పల్లి పంచాయతీ తిరుమల పట్టాభి నగర్ నుండి చలంచర్ల శివ,చలంచర్ల నాగార్జున, పొట్లూరి గణేష్,బాపట్ల కృష్ణ, బొజ్జ బ్రహ్మయ్య వీరికి చెందిన 10 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకుప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. ప్రతి కార్యకర్తకి అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ అవసరం వచ్చినా నేరుగా సంప్రదించవచ్చునని ఎమ్మెల్యే వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, సోమరాజు పల్లి, ఊళ్ళ పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు, ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం కళామండపంలో గోమాతను పూజించి గోపూజ కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవెద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీసభ్యులు జిలకర అంజనీదేవి నారాయణమూర్తి, నల్లమడుగుల యంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, స్థానికులు కె.వెంకటరావు, రిపోర్టర్ వెంకటనారాయణ, కండక్టర్ మధు (పోరుమామిల్ల), చోడా ఆదినారాయణ, దుగ్గని రోశయ్య, గోను వెంకటేశ్వర్లు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# భైరవకోనలో పాఠశాల విద్యార్థుల కోలాహలం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం వివిధ జిల్లాలకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా దగదర్తి మండలం వెల్పూడి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సిబ్బంది, ప్రకాశం జిల్లా దొనకొండ సాయివిజ్ఞాన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సిబ్బంది అదేవిధంగా భక్తులు పర్యాటకులు భైరవకోన జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి, ఇఓ నారాయణరెడ్డి సూచనల మేరకు విద్యార్థులకు భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక వసతులు కల్పించి భోజనసదుపాయం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆలయ అర్చకులు భైరవకోన విశిష్ఠతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు సిబ్బంది, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాన్ని, ఆర్బీకేలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయితీలో సచివాలయాన్ని, 2 రైతు భరోసా కేంద్రాలను కందుకూరు నియోజక వర్గం శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కరేడు గ్రామంలో 21.80 లక్షల వ్యయంతో రైతు భరోసా కేంద్రాన్ని, అలగాయపాలెంలోని 43.60 లక్షల వ్యయంతో సచివాలయాన్ని, 21.80 లక్షల వ్యయంతో రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వాయిల మస్తానమ్మ, ఎం.పీ.డీ.ఓ ఎన్. విజయమ్మ, ఈ.ఓ.ఆర్డి ఎల్.చెంచమ్మ, సర్పంచ్ వెంకటేశ్వ ర్లు,వైస్ ప్రెసిడెంట్ టెడ్డు శ్రీనివాసుల రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘంటసాల 50వ వర్ధంతి సందర్భంగా నివాళులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఘంటసాల చైతన్య వేదిక బాపట్ల ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో ఘంటసాల 50వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ప్రాంతీయ శాఖ,యువజన కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బాపట్ల లోని ఘంటసాల విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఘంటసాల యువజన కమిటీ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల పాట అజేయమని ఎల్లప్పుడు ఆయన పాటలు అందరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు బ్రహ్మారెడ్డి, శంకర్, సుభాని, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామ పంచాయితీకి చెందిన రెడ్డి ,ముస్లిం మైనార్టి సామాజిక వర్గాలకు చెందిన 50 మంది వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో చేరారు.వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఘనంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు - ఏపూరి భూపతి రావు, గొట్టిపాటి శ్రీకృష్ణ,పిట్టు వేణుగోపాల్ రెడ్డి, నక్కల వెంకటస్వామి షేక్ బాజి, పిట్ల వసంత రెడ్డి,పఠాన్,భోజీ రాజు, రఫీ, చిలకల సురేంద్ర, కరీముల్లా తెలుగు దేశం పార్టీ నాయకులు,జనసేన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 20 సంవత్సరాల వెనక్కి పోయిన మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకు రవాలంటే ఒక్కచంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని జడ్పిటిసి సభ్యులు, టిడిపి నాయకు డు నర్రా సుబ్బయ్య మరియు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్ అన్నారు మండలంలోని ముత్తుపల్లి పంచాయితీలో ఆదివారం బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలపై గ్రామంలోని గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాజధాని లేని రాష్ట్రము ఉన్నట్లయితే అది మన ఆంధ్ర రాష్ట్రమేనని యువతకు ఉద్యోగాలు లేవు, జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం రాష్ట్రానికి పరిశ్రమలు రావు, రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలోనైనా రోడ్లు సరిగా ఉన్నాయా అన్నారు. మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి జనసేన కలయికతో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసిన నాడే రాష్ట్ర ప్రజలంతా హర్షిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు కొలసాని రాము, కూచిపూడి మోహన్ రావు, దున్న సంగీతరావు, రాజేష్ ఖన్నా, ఆరాధ్యుల నాగరాజు, మైల వెంకటేశ్వరరావు, ఆరాజుల నాని , కొక్కిలిగడ్డ రమేష్, యాదవ కృష్ణ, కొండేపుశ్రీను, ఎల్లయ్య, మెరుగుపాల శ్రీనివాసరావు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో మధుర గాయకుడు,స్వాతంత్ర సమర యోధుడు, దేశభక్తుడు,పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వ రరావు 50వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భట్టిప్రోలు స్ఫూర్తి స్థల్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఆదివారం ఘంటసాల వర్ధంతి సందర్భంగ ఆయన విగ్రహానికి,వివేకానంద విగ్రహ సాధన కమిటీ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఘంటసాల మన తెలుగువారవటం మనందరికీ గర్వకారణమన్నారు.తెలుగువారి కోసం స్వాతంత్రం కోసం వారు చేసిన సేవలు అనిర్వచనీయమైనవని అన్నారు.అలాంటి సేవలందించిన ఘంట సాల సర్కిల్‌ను, కాశీ,మధుర,అయోధ్య వంటి స్థలాల్లో ఏర్పాటు చేయాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు,చందులూరి రామ కోటేశ్వర రావు,రావూరి సత్యనారాయణమూర్తి నాగ రమేష్,చన్నా వెంకట ఉమా మహేశ్వరరావు,తిరువీధుల వెంకటేశ్వ రరావు (యూత్)తదితరులు పాల్గొన్నారు.

## లాజిక్‌లో డిఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యోగాల, కేంద్ర రైల్వే రీజియన్లల్లో అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. స్థానిక అంజయ్యారోడ్డులోని లాజిక్ అకాడమిలో జిల్లాలోని పేద విద్యార్థినీ విద్యార్థులకు డిఎస్సీ, రైల్వే ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు అకాడమి పాలపర్తి విజయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 15వ తేది లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెం.7207012758, 9985839758లను సంప్రదించాలన్నారు.

## 10 కుటుంబాలు వైసీపీలో చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: సి.యస్.పురం మండలం పెదరాజుపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టీడీపి వీడి వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ సమక్షంలో వైసీపి లో చేరారు.వైసీపి లో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అందరం కలిసికట్టుగా పనిచేసి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నవరత్నాల ద్వారా అన్ని వర్గాలలోని పేదలకు పార్టీలకు అతీతంగా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో జోన్నకోతల, నరేష్ పందిళ్ల మోహన్ రావు, కందరు నరేష్, జోన్నకోతుల వెంకట్రావు, జోన్నకోతుల నరేంద్ర, పందిళ్ళ పాపారావు, ధనింకుల శ్రీను, ధనింకుల వెంకటేశ్వర్లు, బొలిగుర్ల నాగేశ్వరరావు, నాగరాజు, చిన్న బాలయ్య, రేగాలగడ్డ మల్లికార్జున, రేగలగడ్డ మహేంద్ర ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు చిన్న వెంకటయ్య, పార్ధు, బూత్ కన్వీనర్ వైయస్ఆర్సీపీ కొండూరు రామయ్య, చెంచు రాజు, వెంకట్ రాజు, కందిర వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరపతి రెడ్డి, వైసీపి నాయకులు ఓకే రెడ్డి, మాజీ జడ్పిటీసి రామన తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీలను సంక్షేమాల పేరుతో మోసం: ఎమ్మెల్యే స్వామి





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఎస్సి, ఎస్టిలను వైసీపీ ప్రభుత్వం నవరత్న పథకాలు ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మాయ మాటలు చెప్పి తీవ్ర స్థాయిలో మోసం చేశారని కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి సూచించారు. బాబు షూరిటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని సోమరాజుపల్లి పంచాయతీ టిపి నగర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్ అందించమని గుర్తు చేశారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటినుండి ఎస్సీ, ఎస్టీలపై అధిక విద్యుత్ వారం మోపి వేలకు వేలు రూపాయలు వసూలు చేశారన్నారు. ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం ద్వారా అందించవలసిన రాయితీ పథకాలను అందించకుండా మిగిలినవారితో పాటే ఎస్సీ, ఎస్టీలకు పథకాలను వైసీపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలల్లో ఎస్సీ, ఎస్టీలకు వివిధ రకాల సంక్షేమ పథకాలను అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడింది చంద్రబాబు ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని నాలుగేళ్లు పాటు నిర్వీర్యం చేసి ప్రస్తుతం జగన్ విదేశీ విద్యా అని పేరు పెట్టుకున్నారు అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు దూరమైన విదేశీ విద్యా పథకాన్ని క్యాబినెట్‌లోని ఎస్సీ మంత్రులుకనీసం ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఎస్సీ ఎస్టీ కాలనీలోని రహదారులన్నీ తెలుగుదేశం ప్రభుత్వంలోనే నిర్మించినవని ఆయన గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఎస్టి కాలనీలో కూడా రోడ్లు మురుగునీటి కాలువలు నిర్మించలేదన్నారు.తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారంలోనికి వస్తుందని ఎస్టి కాలనీలోని రహదారులు మురుగునీటి కాలువలు విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం తిరుమల పట్టాభి నగర్ లో వేసిన రోడ్లన్నీ తెలుగుదేశం ప్రభుత్వంలో ఆయన వేసినవేనని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, నాయకులు సన్నెబోయిన మాల కొండయ్య, మీంచాల బ్రహ్మయ్య, వేల్పుల వెంకట్రావు, నర్రా రాంబాబు,సుదర్శ ప్రసాదు, శీలం చంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నేతల 35 కుటుంబాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోళ్లపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పనిచేయాలని నిశ్చయించుకొని వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి 35 కుటుంబాలకు చెందిన వైసీపీ నేతలు,కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలకు మాజీ మంత్రి నక్కాఆనందబాబు,మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకట సుబ్బయ్య,రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నుండి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన కోళ్లపాలెం గ్రామస్తులు మేరుగ కిషోర్,నీలా సుబ్బారావు,నీలా నాగార్జున,దోవ ప్రకాష్,మేరుగ రమణ,కర్రా లోకేష్ వారితో పాటు దాదాపు 35కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లోకి రావటం అనందంగా ఉందన్నారు.వారికీ తెలుగుదేశం పార్టీ స్వాగత అభినందనలు తెలియచేస్తూ రాబోయే కాలంలో మనమందరం కలిసి పనిచేద్దామని పిలుపునిస్తున్నాను.రాష్ట్ర మరియు వేమూరు నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే విధంగా ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో కలిసి పనిచెయ్యాల న్నారు. ఐక్యంగా పని చేసి రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తెలుగుదేశం పార్టీని విజయ తీరాలకు చేర్చే భాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోళ్లపాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వాకా శేషుబాబు, వేములపల్లి జగన్నాథరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలం ఆరుంబాక పంచాయతీ లోని యేమినేని వారి పాలెం గ్రామంలో ఆరు కుటుంబాలకు చెందిన జంపాని అమ్మయ్య, జన్ను నాగలక్ష్మి, దాసరి పండు బాబు, తాత విక్రమహేశ్వరరావు, యేమినేని బాలకృష్ణ, వీరంకి ప్రసాదులు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సొంత నిధులనుండి ఐదు కుటుంబాలకి 5000, ఒక కుటుంబానికి 10000 చొప్పున రేపల్లె పొలిటికల్ మేనేజర్ కుమారస్వామి చేతుల మీదుగా వారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ కే మూర్తి, గాదే సాంబశివరావు, దాసరి రమణ మాస్టర్, కోటయ్య స్వామి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను ఆర్యవైశ్య మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు ,భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా లలిత సహస్రనామ స్తోత్రము ,లక్ష్మీ అష్టోత్తర పూజలు, కన్యకా అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. వాసవి అమ్మ వారి కృప కలగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ,వాసవి క్వీన్స్ క్లబ్ ,ఆర్యవైశ్య సంఘం సభ్యులు ,పొట్టిశ్రీరా ములు స్మృతి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి: కరణం వెంకటేష్ బాబు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కరణం వెంకటేష్ బాబు అధ్యక్షతన రామకృష్ణాపురం కార్యాలయం నందు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ నేడు చీరాల ముక్కోణపు పార్క్ సెంటర్ నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగా నాగార్జున, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగమం సురేష్ పాల్గొంటున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహఆవిష్కరణ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయ కోణంగా చూడవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని అన్నారు. గత విగ్రహం 1969లో ఏర్పాటు చేసిందని ఈ మధ్యకాలంలో విగ్రహం మార్చాలని ప్రతి ఒక్కరు పాలు పంచుకోవడంతో పన్నెండు అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అని అన్నారు. ఈ విగ్రహాన్ని పూర్తిగా చీరాల మునిసిపాలిటీ నిధులతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ విగ్రహాన్ని ఆమోదింపచేసిన మున్సిపల్ చైర్మన్ వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియేఅజేశారు. ఈ విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు తమ సొంత కార్యక్రమంగా భావించి అందరూ పాల్గొనాలని పేరు పేరునా ప్రతి ఒక్కరినీ ఆహ్వానించటం జరిగింది అని అన్నారు. మరి ప్రత్యేకంగా ప్రజాసంఘాల వారిని అంబేద్కర్ వాదులను కూడా ఆహ్వానిచడం జరిగింది అని అన్నారు. ఇటీవల సిఎం జగన్ విజయవాడలో 125 అడుగుల విగ్రహాన్ని అవిష్కరరించడం జరిగింది ఆని మనం కూడా ఆతరహాలోనే చేస్తానున్నామని అన్నారు. అలానే అంబేద్కర్ విగ్రహఆవిష్కరణ మన అందరి బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కులాల, మతాల, వర్గాల వారు, ఇతర ప్రాంతాలవారు ఇదే మా ఆహ్వానముగా భావించి పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జైసన్ బాబు, తాడి వలస దేవరాజు, మించాల సాంబశివరావు, చిరంజీవి, గుంటూరు ప్రభాకర్ రావు, తేళ్ల రాంబాబు, మల్లల రాజశేఖర్, నల్లూరి అనిల్, కంపా అరుణ్ మల్లి వైష్ణవి, పలువురు ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు

లింగసముద్రం, మేజర్‌న్యూస్: మండలంలోని అన్నెబోయినపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటుకు కాలనీవాసులు శ్రీకారం చుట్టారు. ఆదివారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి



నాగేశ్వరరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు రూపాయలకు కిలో బియ్యం, పేదవాడికి పక్కా ఇల్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మండల వ్యవస్థ ఏర్పాటు తదితర పథకాలతో అన్న ఎన్టీఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు లను కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, స్థానిక నాయకులు బండ్లమూడి రామయ్య, బాసం హరిబాబు, ఎందేటి ప్రసాదు, బొల్లినేని రమణయ్య, గొర్రెపాటి సాంబయ్య , గాలంకి ప్రసాద్, ముళ్లపాటి మహేష్, పార్టీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అన్నా రాంబాబును పరిచయం చేసుకున్న వైకాపా నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన గిద్దలూరు శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబు,ఆయన తనయుడు అన్నా కృష్ణచైతన్యలను ఆదివారం మార్కాపురంలోని ఏవన్ గ్లోబల్ కాలేజిలో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి జి శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరశింహారావు, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డి,కసిరెడ్డి రమణారెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, మాదాలవారిపాలెం సొసైటి ప్రెసిడెంట్ అనికాళ్ళ ఈశ్వర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి షేక్ బందీసాహెబ్,మైనార్టీ నాయకులు ముల్లా షరీఫా,ముల్లా జిందాబాష,ముల్లా హసన్‌వలి,వర్షం ఫిరోజ్,ఛోటా ఖాశిం,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి, సచివాలయం కన్వీనర్ గుంటూరి నాగిరెడ్డి, పోతవరం వైసిపి యూత్ నాయకులు బోనం బ్రహ్మారెడ్డి, కామునూరి వెంకట్రావ్,పెమ్మని రమేష్,కామునూరి రాయుడు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తాతా సత్యం,భూమా రమేష్,భూమా శ్రీను,సోషల్ మీడియా కన్వీనర్ వెలుగోలు కాశీ,సచివాలయ కన్వీనర్ అఫ్రోజ్, నిహాంత్, దాసులు కలిసి పరిచయం చేసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యేలు అన్నా వెంకట రాంబాబు,కేపి నాగార్జునరెడ్డిలకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా తన గెలుపుకు నాయకులు గట్టి కృషి చేయాలని అన్నా రాంబాబు కోరారు.







## శ్రీ కనక నాగవరపమ్మ ఆలయ ప్రాంగణంలో నూతన భవనం ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద నూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమానికి చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఎండోమెంట్ ఆఫీసర్ జివిఎల్ కుమార్, జమ్మీ ప్రసాద్ రెడ్డి,మద్దులూరి సీతామహాలక్ష్మి, పులి శ్రీనివాసరావు, హెచ్.రమేష్, ఆవుల అశోక్, కంచి సాంబిరెడ్డి, జిడుగు మస్తాన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలి: కంచర్ల రామయ్య

కందుకూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన వారం రోజుల వర్క్ షాప్ విజయవంతంగా పూర్తయినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. వర్క్ షాప్ ముగింపు సభను కళాశాల స్మార్ట్ క్లాస్ రూమ్ లో నిర్వహించారు. వర్క్ షాప్ నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించే ఉద్యోగ నియామకాలలో ప్రాధాన్యతకు అవకాశాలు ఉంటాయి. రాష్ట్ర స్కిల్ కార్పొరేషన్ కోర్స్ లను, వర్క్ షాప్ లను ప్రకాశం కళాశాల యాజమాన్యం నిర్వహించే తీరు అభినందనీయమని మహీధర్ పేర్కొన్నారు. మంచి క్రమశిక్షణ, నిబద్ధతను ప్రదర్శించిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ రిసోర్స్ పర్సన్ బి.మహిధర్ ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉద్యోగ నైపుణ్యాల కోసం నిర్వహించే కార్యక్రమాలను ప్రకాశం కళాశాల అందుకోవటం లో మొదటి స్థానంలో ఉంటుందన్నారు కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య. విద్యార్థులు వర్క్ షాప్ ల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వర్క్ షాప్ లలో పాల్గొనటంతో విద్యార్థుల రేజ్యుం మల్టీ నేషనల్ కంపెనీలను ఆకర్షిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి.హెచ్ రవి కుమార్ అనంతరం రామయ్య మహీధరను సత్కరించి విద్యార్థులకు వర్క్ షాప్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ఈ.సి.ఈ విభాగ అధ్యాపకులు డాక్టర్ కె. హనుమంతరావు, ఐ. రామ కోటేశ్వరరావు, యన్.శ్రీహరి, యస్.మాధవ, జి. సురేష్, యస్. కె మస్తాన్ వలి మరియు కిషోర్ కృష్ణ లు పాల్గొన్నారు.

## సింగరకొండ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైవి దంపతులు





అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో టిటిడి మాజీ చైర్మన్ ఉత్తరాంధ్ర రేషనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన వారికి ఆలయ ఈవో సుభద్ర, అర్చకులు మర్యాదపూర్వక స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం ముఖ మండప నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణానికి సంబంధించిన విషయాలను ఈవో సుభద్ర ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వై వి భద్రారెడ్డి, వైయస్ఆర్సీపీ అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగ నేతలు తదితరులు ఉన్నారు.

## పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం మరియు ఒంగోలు చిలకలూరిపేట లో ఆదివారం జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. పట్టణంలోని ఏడో వార్డులో నివాసముంటున్న బోడెటంపూడి వెంకట్రావు రజనీ దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు పవన్ సాయి ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఒంగోలులోని విష్ణుప్రియ కన్వెన్షన్ హాల్ నందు కొరిసపాడు మండల తిమ్మన్న పాలెం గ్రామానికి చెందిన బెల్లం శ్రీనివాసరావు వరలక్ష్మి దంపతుల కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులు ప్రణవి, వెంకట సాయి కృష్ణ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిలకలూరిపేటలోని సాదినేని చౌదరయ్య కళ్యాణ మండపం నందు రాజ్ కుమార్ జయ శ్రీ దంపతుల కుమారుని వస్త్ర బహుకరణ వేడుకలకు హాజరై చిరంజీవి ఉదయేష్ కు ఆశీస్సులు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





## సైకో ముఖ్యమంత్రిని గద్దె దించే సమయం ఆసన్నమైంది

### - ఎమ్మెల్యే గొట్టిపాటికి సంఘీభావం తెలిపిన 20వ వార్డ్ ప్రజలు

అద్దంకి, మేజర్‌న్యూస్: సైకో ముఖ్యమంత్రిని గద్దె దించే సమయం ఆసన్నమైందని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు.



అద్దంకి పట్టణంలోని 20వ వార్డుకు చెందిన పలువురు జొంతాళి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను కలిసి తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సైకో ముఖ్యమంత్రిని దించవలసిన అవసరం ఉందని,అందుకు ప్రతిపక్షాలు, మేధావులు, విద్యార్థులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. పార్టీలకు అతీతంగా చంద్రబాబుకు, టిడిపికి మద్దతు ఇవ్వటం చూస్తుంటే ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పని అయిపోయిందని త్వరలో జరగనున్న ఎన్నికల్లో టిడిపి గెలవడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు సంఘీభావం తెలిపిన వారిలో బండారు వెంకటరావు, కుంచాల గోపి, గుంజి శ్రీ విష్ణు, వాసు, కుంచాల రామాంజనేయులు, బ్రహ్మయ్య, చిన్నపరెడ్డి, రాముడు, వేణు, బుల్లయ్య, నారాయణ, అశోక్, దయానందం, రామాంజి, రాఘవులు, వెంకటేశ్వర్లు, రాముడు, తదితరులు ఉన్నారు.

## సూరారెడ్డి పాలెంలో నూతన సచివాలయాన్ని ప్రారంభించిన మంత్రి సురేష్

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లీనిక్ కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వల్లూరు వైకాపా నాయకులు సనగర కోటి, వ్యవసాయ అధికారులు, సచివాలయం, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# టిడిపి-జనసేన ప్రభుత్వంతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్





### చింతపూడు ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

### ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరిన మాజీసర్పంచ్ సహా 47కుటుంబాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం అందిస్తూ తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్ అని మాజీఎమ్మెల్యే, నియోజక వర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని చింతపూడు పంచాయితీలో మాజీసర్పంచ్ గుంటిమడుగు శ్రీనివాసులురాజు, పంచాయితీ లోని 47కుటుంబాలు టిడిపిలో చేరిక సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య అధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ముందుగా వైసిపి నుండి టిడిపిలో చేరుతున్న మాజీసర్పంచ్ శ్రీనివాసులురాజు సహా పలువురికి డాక్టర్ ఉగ్ర కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గత అయిదు సంవత్సరాల పాలనలో రాష్ట్రప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమం అమలుకావాలంటే ప్రతి ఒక్కరూ చంద్రబాబునాయుడు నాయకత్వం లోని టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి అన్నివర్గాల ప్రజలు టిడిపికి భారీమెజారిటీ సాధించి రాష్ట్రంలో సైకో ప్రభుత్వానికి వీడ్కోలు పలికి సైకిల్ ప్రభుత్వానికి స్వాగతం పలకాలని అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి వెలుగొండనీరు, ట్రిబుల్ఐటి, రైల్వేలైన్, నిమ్జ్, ఇంటింటికి కుళాయి పథకాలు అవసరమని టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సాధించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తానన్నారు. అదేవిధంగా మండలం లోని బోయమడుగుల పంచాయితీ పిల్లిపల్లి గ్రామానికి చెందిన సుమారు 15యస్టి కుటుంబాలు వైసీపిని వీడి ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపిలో చేసినవారిలో చింతపూడు మాజీసర్పంచ్ గుంటిమడుగు శ్రీనివాసులు రాజు, చింతపూడు వాలంటీర్ శ్రీనివాస్, గోనెపూడి ప్రసాద్, వై.వెంగయ్య, పులిజేమ్స్, రాజేష్, కుమార్, రవి, ఏబెలు, మల్లికార్జునయాదవ్, ప్రకాశం, యేసు, సిహెచ్ ఆరోన్, రామాంజనేయులు, జి.పిచ్చయ్య, పోలెయ్య, రవికుమార్, తిరుపతయ్య, అంతెలయ్య, రమేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్ర, మండలటిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, మాజీ ఎంపిపిటిపి అల్లూరయ్య, కామనబోయిన వెంకటస్వామి (సర్పంచ్) యన్‌సి.మాలకొండయ్య, పి.నరసయ్య, షేక్ అబ్దుల్లా, తులాబందుల చినగురవయ్య, దాసరి మల్లికార్జున, ఏ.రామకృష్ణంరాజు, బత్తుల వెంకటాద్రి, పసుపులేటి గురుకృష్ణ, జి.శ్రీనివాస రాజు, యంవి నరసరాజు, జి.రామచంద్రారెడ్డి, దొర తిరపతయ్య, చావా సుబ్బయ్య, పి.రవి కుమార్, పోకల మాల్యాద్రి, బండారు వెంకట రామయ్య, కె.వెంకటకొండయ్య, శేఖర్, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఎంపీపీ శంకుస్థాపన

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని కనపర్తి, ఉప్పుగుండూరు గ్రామాలలో మండల పరిషత్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆదివారం ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. సముద్ర తీర ప్రాంతం గ్రామమైన కనపర్తి బీచ్ పల్లి గ్రామంలో రామాలయ నిర్మాణం, ఉప్పుగుండూరు గ్రామంలో చింతపు కాలనీకి వెళ్లే దారిలోని క్వారీ వద్ద ఇరువైపులా ఫెన్సింగ్, రజకుల కమ్యూనిటీ హాల్ రెండో ఫ్లోర్ భవన నిర్మాణంలకు ఎంపీపీ నల్లమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కుమ్మరి కులస్తుల కమ్యూనిటీ హాల్ శిథిలాలస్తుకు నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చెన్నకేశవులు ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు. ఏకలవ్య కాలనీలో కమ్యూనిటీ హాల్ ను ప్రజా ప్రతినిధులతో కలిసి ఎంపీపీ పరిశీలించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నలమలుపు కృష్ణారెడ్డి, కాట్రగడ్డ శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ కన్నా రాధా, సర్పంచ్ దేవరకొండ జయమ్మ, ఎంపీటీసీలు మున్నంగి వెంకట్రావు, తాటి అనురాధ, పోలినేని కోటేశ్వరరావు, మద్దిసాని నాగేశ్వరరావు ,ఇమ్మి శెట్టి బాలకృష్ణ, కుక్కల గోపిరెడ్డి, గండు వెంకట్రావు, గండు హరిబాబు, పెండ్యాల శ్రీను నంబూరి నాగయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# షర్మిలమ్మను విమర్శిస్తే ఊరుకోం: ఈదా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : షర్మిలమ్మను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం డీసీసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఈదా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా వైయస్ షర్మిల రెడ్డి రాష్ట్ర బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి ఇచ్చాపురం నుండి మొదలుకొని అనంతపురం వరకు ప్రతి జిల్లాలో కూడా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించడం జరిగింది. కొంతమంది వైయస్సార్ నాయకులు గుండాలుగా మారి బాపట్లలో జరిగినటువంటి బహిరంగ సభకి బెంబేలెత్తి పోయి బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి షర్మిలని ఉద్దేశించి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు కాకపోతే బాపట్ల దాటి వెళ్ళేది కాదు అని చెప్పడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఉందన్నారు. ఎమ్మెల్యే మా నాయకురాలు షర్మిల బహిరంగ సభ ఏర్పాటు చేసిన మూడు రోజులకు గాని ఆయన ధైర్యం తెచ్చుకొని మా నాయకురాల్ని విమర్శించడం చూస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఏ రకమైనటువంటి భయాన్ని మా నాయకురాలు షర్మిల రెడ్డి, కల్పించారో అర్థం అవుతుందన్నారు. మరి ఇప్పటికైనా సరే మేము కోన రఘుపతికి గాని, మా నాయకురాలు మీద వ్యాఖ్యలు చేస్తున్నటువంటి వైయస్సార్ గుండాలకు కూడా మేము ఒకటే చెప్పదలుచుకున్నాము, మీకు దమ్ము, ధైర్యం ఉంటే ధైర్యంగా వచ్చి ఎదుర్కొండి అంతేకానీ ప్రెస్ మీట్లలో లేకపోతే నాలుగు గోడల మధ్య కూర్చొని మాట్లాడటం అనేది చేతకానితనానికి నిదర్శనం అని తెలియజేస్తూ ఎవరైనా సరే మా నాయకురాలు గురించి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అదే రీతిలో సమాధానం చెప్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కేడర్ అంతా కూడా మా నాయకురాలు కోసం దేనికైనా 'సిద్ధం' అని వైసిపి నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గం నుంచి బీఎస్పీ పార్టీలో పని చేసినటువంటి బత్తుల శాంతాపాల్, ఆలూరి నాగేంద్ర ప్రసాద్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బిఆర్ గౌస్, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జున రావు, ఒంగోలు మండల పార్టీ అధ్యక్షులు తెరగలపూడి బుజ్జి, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాలు శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసర రవి, మద్దిపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి గెలుపును ఎవ్వరూ ఆపలేరు

### అట్టహాసంగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ, టిడిపి కార్యాలయం ప్రారంభం






మద్దిపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిపాడు మండలం, పెదకొత్తపల్లి గ్రామంలో ఆదివారం మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో సాయంత్రం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అతిరథ మహారదుల సమక్షంలో తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఆలపాటి రాజా, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబ శివరావు, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్,



కొండపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, మద్దిపాడు ఏఎంసీ మాజీ అధ్యక్షులు మండవ రంగారావు హాజరు అయ్యారు. సంతనూతలపాడు నియోజవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరునాళ్ల మహోత్సవ సందర్భంగా గుడిలో ఇమ్మడి కాశీనాథ్ ప్రత్యేక పూజలు



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్. మండలం రాయవరం గ్రామం నందు శ్రీ లక్ష్మి అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా జనసేన నాయకుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ విచ్చేసి స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరము జనసేన నాయకులు కార్యకర్తలతో రానున్న ఎన్నికల దృష్ట్యా చర్చించారు. ఈకార్యక్రమంలో మార్కాపురం పట్టణ జనసేన నాయకులు బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీను, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, జిల్లా ప్రొగ్రామ్ కమిటి కో-ఆర్డినేటర్ వీరిశెట్టి శ్రీను, బెల్లంకొండ రామక్రిష్ణ, ఆది నారాయణ, ఆవుల వెంకట్, షఫీ, యాదగిరి శివ, గుండెబొమ్ము శ్రీను, రాయవరం జనసేన నాయకులు చందు, వెంకట నారాయణ, కార్తీక్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముగిసిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ పరీక్షలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన స్థానిక టీ ఎం రావు ఉన్నత పాఠశాలలో శని ఆదివారాలు దక్షిణ భారత హిందీ ప్రచార సభ పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వ ర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిచయ్, ప్రా థమిక,మధ్యమ,రాష్ట్ర భాష,విశారద, ప్రవీణ,పరీక్షలకు భట్టిప్రోలు,ఐలవరం,కనగాల, గూడవల్లి చెరుకుపల్లి,గుళ్లపల్లి సూరేపల్లి,వేమూరు గ్రామాల నుండి విద్యార్థులు హాజరైనరని తెలిపారు. మొత్తం 270 మంది విద్యార్థులకు గాను 263 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.ఏడుగురు విద్యార్థులు పరీక్షకు గైరుహాజరు అయినట్లు తెలిపారు.మౌఖిక పరీక్షలు నిర్వహించుటకు గుంటూరు నుండి జి శ్రీనివాసరావు విచ్చేయగా మిడతాటి భవాని కోఆర్డినేటర్ గా వ్యవహరించారన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరు రామకోటేశ్వరరావు పరీక్షల సూపర్డెంట్ గా వ్యవహరించారు.

## వివాహ వేడుకల్లో జడ్పీటీసి కస్తూరిరెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండల పంచాయితీరాజ్ ఏఈ ఎస్ తిరుపాలయ్య కుమారుడి వివాహ వేడుకలు ఆదివారం ఒంగోలులో జరిగాయి. వివాహ వేడుకకు జడ్పీటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, యూత్ లీడర్ సంగటి మహేందర్ రెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మిట్ట రమేష్, వెంకటశ్వర్లు, గురువారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రిచే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 12వ తేదీన జరుగుమల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నూతన భవనాలకు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్ బాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు నర్సింగ్ హెూల్ గ్రామంలో గ్రంథాలయ భవనంతో పాటు సచివాలయ భవనం మంత్రిచే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అనంతరం 12 గంటలకు వావిలేటిపాడులో నూతనంగా చేపట్టిన సచివాలయ భవనం హెల్త్ సెంటర్ మిల్క్ భవనం సిమెంట్ రోడ్లు లకు మంత్రిచే ప్రారంభోత్సవం కార్యక్ర మం ఏర్ప డుతున్నట్టు కన్వీనర్ బత్తిన మధోన్ మనోహర్ తెలి పారు. ఈ కార్యక్రమంకు మండల వైసీపీ కార్యకర్తలు, నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని కన్వీనర్ తెలిపారు.

## అన్నా రాంబాబును సన్మానించిన ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక ఏ1 గ్లోబల్ కళాశాల నందు పరిచయ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం సమన్వయకర్తగా నియమితులైన సందర్భంగా అన్నా రాంబాబుని గిద్దలూరు సమన్వయ కర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి శాలువాతో సత్కరించారు.

# ప్రజా సవకుడిగా అభివృద్ధి చేయాలనే వచ్చా : ఉగ్ర నరసింహారెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: తాను సంపాదన కోసం రాజకీయంలోకి రాలేదని ప్రజా సేవకుడిగా అభివృద్ధి చేయాలనే ప్రత్యక్ష రాజకీయంలోకి వచ్చారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం మండలంలోని రేణిమడుగు గ్రామంలో 24 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ తుది శ్వాస విడిచే వరకు ప్రజల మధ్యనే ఉంటానన్నారు. రేణిమడుగు గ్రామాన్ని దత్తత తీసుకున్నానని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే



గ్రామంలో నెలకొని ఉన్న మౌలిక వసతులకు పెద్ద పేట వేయడం జరుగుతుందన్నారు. కంబాలదిన్నే నుంచి రేణిమడుగు వరకు అంతర్గతంగా ఉన్న రహదారిని సిమెంట్ రోడ్డుగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. తన ఆస్తి అమ్మి అయినా రోడ్డు నిర్మాణం చేపడతానన్నారు. నిమ్జ్ కారిడార్ ఏర్పాటుకు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటుకు కృషి చేస్తానని తనకు చెప్పి ఉన్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలియపరచమని మెసేజ్ కూడా పంపించారన్నారు. రానన్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌష్ బాషా, మన్నం రమణయ్య, గద్దె గంగయ్య చౌదరి, ఎర్ర గొర్ల రమేష్, పందిటి హరీష్, అడుసుమల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ లందరూ ఐక్యమత్యంగా ఉండాలి: రాష్ట అధ్యక్షులు మహమ్మద్ ఫరూక్ షిబ్లీ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో మైనార్టీ లందరూ ఐక్యమత్తంగా ఉండాలని అప్పుడే మైనార్టీ హక్కులను పోరాడి సాధించుకోవచ్చని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఫరూక్ షిబ్లీ అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేమూరు నియోజకవర్గ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయాన్ని ఆదివారం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఫరూక్ షిబ్లీ రాష్ట్ర కార్యదర్శి షేక్ అక్రమ్,సమతా సైనిక రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సురేంద్రబాబు లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా జనాన్ షిబ్లి మాట్లాడుతూ నియోజకవర్గ కార్యాలయం ఏర్పాటు చేయడం సంతోషకరమని కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన మండల ఎం.హెచ్.పి.ఎస్ కమిటీ



వారికి అభినందనలు తెలిపారు.పార్టీలతో సంబంధం లేకుండా మైనారిటీ సోదరులు ఐక్యంగా ఉన్నప్పుడే హక్కుల కోసం పోరాటం చేయగలమని, మైనారిటీ లు అభివృద్ధికి,అక్షరాస్యతకు ఆమడ దూరంలో ఉన్నారని,ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల మీద,దళితుల మీద దమనకాండ జరగడం చాలా బాధాకరం అని తెలిపారు. ఎం.హెచ్.పి.ఎస్ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర బాబు మాట్లాడుతూ దళితులు,మైనారిటీ లు ఐక్యంగా ముందడుగు వేసినప్పుడు మాత్రమే అభివృధి సాధ్యం అవుతుంది అని,కులాల వారిగా విడిపోవడం వల్ల ఐక్యత సాధ్యం కాదని, దళితుల పోరాటంలో మైనారిటీలు,మైనారిటీ ల పోరాటంలో దళితుల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని వారు సూచిం చారు,ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని ఓటు అనే ఆయుధంతో మన హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ బేగ్, ఎండి సలీం,ఇర్ఫాన్ బేగ్,ఎండి సోహెల్, ఎండి సమీర్,కరీముల్లా బేగ్,బషీర్ ఖాన్,హాఫీజ్ అల్లా బేగ్,ఇర్ఫాన్ ఖాన్ పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం చేసిన ఘనత అంగన్వాడీలది

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు తమ సమస్యలపై పోరాటం చేసిన ఘనత అంగన్వాడీలకు దక్కిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, సిఐటియు జిల్లా నాయకులు జి.శ్రీనివాసులు, కార్యదర్శి వర్గ సభ్యులు పిసీ కేశవరావు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కల్పనలు తెలియజేశారు. స్థానిక సుందరయ్య భవనంలో కుమారి అధ్యక్షతన అంగన్వాడిల జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండవ రోజు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా ఉద్యమాన్ని నీరుగార్చేలా వ్యవహరించిన పట్టించుకోకుండా పోరాట పటిమను చాటి ప్రభుత్వం దిగివచ్చేలా పోరాడారన్నారు. సమస్యలు ఏవైనా పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చని నిరూపించారన్నారు. ఐసిడిఎస్‌ను



నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చూస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం అందుకు సహకారం అందిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాయళ్ల మాలకొండయ్య, రంగారావు, మహాలక్ష్మి, రాధా, సీత, రజిని, రామ సుబ్బులు, ఎల్లమ్మ, మహిళా సంఘం నాయకులు ప్రసన్న, బషీరా తదితరులు పాల్గొన్నారు.

# భరతనాట్య నృత్యకళాకారులకు ఘన సన్మానం





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకి మండలి చైర్మన్, పాలకమండలి సభ్యుల పదవి స్వీకారం మహెూత్సవం ఆలయ సముదాయంలో అశేష భక్తుల సమక్షంలో ఆదివారం పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. పాలకమండలి సభ్యుల దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి సభ్యులందరికీ చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమంతో పాటు అన్ని వర్గాల కు అవసరమైన పథకాలను ప్రవేశ పెట్టి ఆ పథకాలుఅమలు చేసి ప్రజలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో వేసి ప్రజా క్షేమం కో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని అందుకు మీరంతా ఆదరించి సహకరిం చాలని చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఉభయ దేవాలయాల్లో తాడిపర్తి చంద్రశేఖర్ పూజ నిర్వహించారు. శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ శాస్త్రి పూజలు చేసి చంద్రశేఖర్‌కు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు అదేవిధంగా శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో శ్రీ చక్ర పీఠం వద్ద కుంకుమార్చనలు చేసి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు చంద్రశేఖర్ వెంకట మాజీ ఎంపీపీ ఆంజనే య రెడ్డి మండల పార్టీ కన్వీనర్ పోలి రెడ్డి ఎర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డి ఆలయ శేష వస్త్రాలను అందజేశారు. దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, సభ్యులుగా బత్తుల రమణ, మాటా నాగేశ్వరరావు, వేముల గురుమూర్తి, మన్నవ వెంకటేశ్వర్లు, పాత కోటి వెంకటరమణ, యామర్తి శ్రీలత, గోపిశెట్టి ఆదిలక్ష్మి, ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, దూపాటి విశ్వనారాయణ శాస్త్రి వీరిచే ఆలయ కార్య నిర్మాణాధికారి చెన్నకేశవరెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు.

## దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారంలో ప్రముఖులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శ్రీ మత్ బాలా త్రిపుర సుందరి దేవి శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానం అధ్యక్ష పాలకమండలి సభ్యుల పదవి స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి యక్కలి రాములు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని ఈ ఆలయ విశిష్టతను గురించి వివరించారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షులుగా ఉమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు పదవి స్వీకారోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని పలువులు ముఖ్యులు వైయస్సార్ జిల్లా పార్టీ కన్వీనర్ జంకె వెంకటరెడ్డి, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ళ ఆంజనేయరెడ్డి జడ్పిటిసి సభ్యులు జాన్ పాలుశ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు డాక్టర్ శ్రీమతి చెప్పల్లి కనకదుర్గ, దేవకి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మూర్తి రెడ్డి, పుల్లల చెరువు మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, పెద్దారవీడు, దోర్నాల, ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం నాయకులు అధ్యక్షులు సుబ్బారావును పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన





పంగులూరు, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో సమాజానికి అవసరమైన ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, అధ్యక్ష, కార్యదర్శులు కరణం హనుమంతరావు, షేక్ కాలేషావలి తెలిపారు. ఆదివారం రోటరీ భవన్ వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 100 మంది హాజరయ్యారు.డాక్టర్ పద్మప్రియ, డాక్టర్ చింతన్ లు రోగులను పరీక్షించి 45 మందికి శుక్లముల ఆపరేషన్ చేయాలని వైద్యులు నిర్ణయించారు .వారిని సోమవారం కాకాని శంకర్ కంటి ఆసుపత్రి కి తీసుకెళ్లనున్నట్లు రోటరీ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా చిలుకూరు వీర రాఘవయ్య మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా సంవత్సరానికి రెండుసార్లు కంటి వైద్య శిబిరం నిర్వహించి ఇప్పటివరకు సుమారు 7500 మందికి శుక్లముల ఆపరేషన్లు చేయించామని వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు కూడా పంపిణీ చేశామన్నారు. ఈ16 ఏళ్ళ కాలంలో ఆపరేషన్ చేయించుకున్న ఎవరికీ ఏ ఇబ్బంది రాలేదని, శంకర్ కంటి వైద్య శాల వైద్యులు కూడా తమకు ఎంతో సహకరించారని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలా ఎన్నో శిబిరాలు పెట్టి పేద ప్రజలను ఆదుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పంగులూరు కోశాధికారి గుర్రం ఆంజనేయులు, రోటరీ సభ్యులు జాగర్లమూడి సుబ్బారావు, బాచిన వెంకట రామారావు, రాయిని వెంకట సుబ్బారావు, పోలిశెట్టి సీతారామయ్య, పోతిని ప్రసాద్, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, క్యాంప్ ఇన్చార్జి గంగాధర్ ,శంకర్ కంటి వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.





# వైసీపీలో చేరిన 120 కుటుంబాలు

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి మండలం ఏలేశ్వరవారిపాలెం, బల్లికురవ మండలం జమ్మల మడక, వెలమవారిపాలెం గ్రామాలకు చెందిన 120 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్సిపి లో చేరారు. పరిటాల వారి పాలెం గ్రామ సర్పంచ్ గంగుల ఏడుకొండలు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు ఇన్చార్జ్ హనిమిరెడ్డి చేతులమీదుగా పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీను, వేల్పుల పున్నయ్య, శ్రీను, కోటయ్య, దానయ్య, వెంకట్రావు, హనుమంతు, అంకం కొండలు, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన ముస్లిం యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పలువురు ఇంచార్జ్ హనిమి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపిని మరల అధికారంలోకి తీసుకువచ్చేందుకు యువత ముందుకు రావాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి అద్దంకిలో వైసిపి జెండాను ఎగరవేయాలని, జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

## వివాహా వేడుకలో కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌భాబు వివాహా వేడుకకు హాజరయ్యారు. స్థానిక వాకావారిపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన మద్దిన శ్యామ్‌కుమార్–ఉమా మాధవిల వివాహా



వేడుకకు ముఖ్య అతిధి గా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు నూతన వధూవరులైన శ్యామ్‌కుమార్–ఉమా మాధవిలకు అక్షింతలు వేసి, అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, బుర్ల సాంబశివారవు, మద్దిన రాంబాబు, పులి శ్రీనివాసరావు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయకు నివాళ్లు

కందుకూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని భారతీయ జనతా పార్టీ శాసనసభ నియోజకవర్గ కార్యాలయంలో పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ పుణ్యతిథి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన



నివాళి అర్పించినారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు మాట్లాడుతూ ఏకాత్మత మానవతావాద సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి స్వాతంత్రయ ఫలాలను అట్టడుగు వర్గాలకు చేర్చుటయే ప్రధమ కర్తవ్యం గా భావించాలని కోరిన మహోన్నత వ్యక్తి పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయఅని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీ నర్ జొన్నాదుల సురేష్ ,పట్టణ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు ,రూరల్ అధ్యక్షులు చల్లా వెంకట రాజా తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండప ప్రారంభోత్సవంలో కరణం బలరాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి మరియు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబులు నూతనం గా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. మండలంలోని దేవాంగపురి గ్రామంలో ఆదివారం శ్రీఛౌడేశ్వరి దేవాంగ నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిలుగా కరణం బలరాంతో పాటు కరణం వెంకటేష్‌బాబు కూడా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా కళ్యాణ మండపం రెంట్‌లు ఉండాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ సజ్జా రవీంద్రబాబు, సజ్జా హేమలత, జాగాబత్తుని బాల సుబ్రమణ్యం, లేళ్ళ వెంకటేశ్వర్లు, గుత్తి వెంకయ్య, బట్ట మోహనరావు, పన్నెం వెంకటేశ్వరరావు, డాక్టర్ బట్ట సురేష్‌బాబు, కర్ణ మోహనరావు, మాచర్ల మోహనరావు, బీరక పరమేష్, సజ్జ పవన్, బొడ్డు లక్ష్మణ చంద్ర, పసుమర్తి వెంకట సుబ్బారావు, బుద్ధి లంభోధరరావు, భువనగిరి పాపారావు, దామర్ల శివసాంబయ్య, కౌతారపు శ్రీనివాస రావు, బండారు బాల నాగేశ్వరరావు, పృధ్వి ధనుంజయ్, కర్ణ లక్ష్మారావు, బొడ్డు సాంబ శివరావు, మరక వెంకట రమేష్ తదితర వైసీపీ నాయకులు కమిటీ సభ్యులున్నారు.

## పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం ఎంతో మేలుచేస్తుంది



చీరాల, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రూపొందించిన పీఎం విశ్వ కర్మ కౌశల్ యోజన పథకం అర్హులకు ఎంతో మేలు చేస్తుందని టైలర్ ప్రతినిధి నక్క శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపాలెం, చీరాల నగర్ పంచాయితీ పరిధిలో పీఎం విశ్వ కర్మ యోజన పథకంపై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నాసిక శివాజి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాసిక శివాజి మాట్లాడుతూ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ప్రధాన మంత్రి నరేంధ్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్‌ను కరపత్రాలను గ్రామ ప్రజలకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో బూదాతి శివ నాగేశ్వరరావు, నక్క శ్రీను, చీరాల ఆంజ నేయులు, కోటరామిరెడ్డి, ఆసాది బాలరామిరెడ్డి, శవనం శ్రీనివాసరెడ్డి, ఆసాది బాజి రెడ్డి, కుంచాల పోతురాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నా రాంబాబును పరిచయం చేసుకున్న వైకాపా నాయకులు



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన గిద్దలూరు శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబును ఆదివారం మార్కాపురంలో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి కలిసి పరిచయం చేసుకున్నారు.ఈ సంధర్భంగా తన గెలుపుకు కృషి చేయాలని అన్నా రాంబాబు కోరారు.

## వైభవంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వాసవీ మాత ఆత్మర్పాణ దినోత్సవాన్ని కమిటీ ప్రతినిధులు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక సంత బజారులో వేంచేసి ఉన్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్య క్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో వేదపండితులు



నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జాము నుంచి అమ్మవారికి పంచామృతాభిషేకం, అర్చనలు, పలు రకాల పూలతో ప్రత్యేక అలంకరణ గావించి, పట్టు వస్త్రాలు అలకరింపచేసి విశేష పూజా కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు గుంటూరు మాధవరావు, ప్రభాకర్‌రావు, లక్ష్మీనారాయణ, శేషారత్నం తదితరులు పర్యవేక్షణ చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా ఏర్పాట్లు చేశారు.

## నూకసాని,దామచర్లకు వివాహ ఆహ్వాన పత్రికను అందించిన స్వర్ణ గీత

పొదిలి,మేజర్‌న్యూస్: టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ,ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌లను ఆదివారం మాజీ సర్పంచ్ డాక్టర్ స్వర్ణ గీత కలిసి ఈ 18న తన ఏకైక కుమారుడు డాక్టర్ ప్రీతమ్ కృష్ణ,డాక్టర్ హేమ రాజశ్రీ ల వివాహ వేడుకలకు హాజరవ్వాలని ఆహ్వానపత్రికలను అందజేశారు.





## ఎస్టీ కుటుంబాలకు మార్పు సంస్థ సాయం

చీరాల, మేజర్ న్యూస్: మార్పు సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలైన ఎస్టీ కుటుంబాల వారికి టార్పిలిన్ పట్టలను బహుకరించారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలోని కఠారిపాలెం గ్రామంలో పూరిగుడిసెల్లో నివశిస్తున్న పేద కుటుంబాల వారికి మార్పు సేవా సంస్థ తన వంతు సాయం అందజేసింది. ఈ సందర్భంగా రూ.1500ల విలువ చేసే టార్పిలిన్ పట్టలను సుమారు 25 కుటుంబాలవారికి పంపిణీ చేశామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ మార్పు విన్సెంట్‌పాల్, బాపట్ల రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు చేగూడి సురేష్, దేవరపల్లి దిలీప్‌కుమార్, మార్పు సంస్థ కోఆర్డినేటర్ సారా నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులున్నారు.



## శతాబ్ది గాయకుడు 'ఘంటసాల' కు భారతరత్న ఇవ్వాలి: డా.మద్దాళి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తిలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఘంటసాల 50వ వర్ధంతిని ఘంటసాల విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా మున్సిపల్ చైర్‌పర్సన్ జి.రాజ్య లక్ష్మి, పూర్ణచంద్రరావు మరియు సంస్థ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు ఘంటసాల విగ్ర హానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఘంటసాల గాయకుడే కాదు మానవతా వాది, స్వాతంత్ర్య సమరయోదులని పేర్కొన్నారు. ఘంటసాల వెంకటేశ్వరరావును నేటి తరం గాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గొంతులో తీపి, హృదయంలో మధురిమ గల గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు ఘంటసాల తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలు చిత్రాల్లో భక్తి, హాస్యం, పాటలు, పద్యాలు పాడి ప్రేక్షకుల మనస్సులో శాశ్వతంగా నిలిచిపోయారని పలువురు వక్తలు తెలిపారు. తితిదే సంగీత విద్వాంసుడుగా రాణించి భారత ప్రభుత్వంచే పద్మశ్రీ అవార్డు పొందారని వివరించారు. మాజీ ప్రదాని స్వర్గీయ పి.వి.నరశింహారావుకు భారతరత్న ప్రకటించడంపై డా.మద్దాళి మాధవరావు సంతోషం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి నాయకులు చీమకుర్తి కమలమోహన్‌రావు, చింతపట్ల బ్రహ్మయ్య, హాకీకోచ్ కె.వెంకట్, పి.బాలకోటయ్య, విద్యానికేతన్ స్కూలు హెడ్ మాష్టరు శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 14న టిఆర్‌ఆర్‌లో న్యాక్ బృంద పర్యటన

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 14,15 తేదీలలో న్యాక్ బృందం పరిశీలనకు రానుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ తెలిపారు.అదేవిధంగా 14వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుండి పూర్వ విద్యార్థులు మరియు తల్లి దండ్రులతో సమావేశం అవుతుంది. పూర్వ విద్యా ర్థులు చెప్పే అభిప్రా యాలని అత్యంత విలువైనదిగా పరిగణించి కళాశాల యొక్క గ్రేడ్ ను నిర్ణ యించే అవకాశం ఉంది. కావున 14వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు న్యాక్ బృందంతో జరిగే సమావేశంలో కళాశాల పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కళాశాలకు మంచి గ్రేడ్ రావడానికి, తద్వారా కళాశాల అభివృద్ధి చెందడానికి తమ సహకారం అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.

## అన్నా రాంబాబును పరిచయం చేసుకున్న వైకాపా నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన గిద్దలూరు శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబు ఆదివారం కంభం మాజీ శాసన సభ్యులు ఉడుముల శ్రీనివాస రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.రానున్న ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేయాలని కోరారు.పొదిలికి వచ్చిన అన్నా రాంబాబుకు స్థానిక విశ్వనాథ పురంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, యూత్ పిచ్చిరెడ్డి, రామిరెడ్డి, అనికాళ్ళ రాజారెడ్డిలు ఘనస్వాగతం పలికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు,మాజీ ఛైర్మన్ కంకణాల రమేష్,మాజీ ఎంపిటిసి దోర్నాల చిన్న నారాయణరెడ్డి,ఎంపిటిసి చక్కర వెలుగొండయ్య,సూరవరపు పెద్ద వెంకటరెడ్డి,మండల యువ నాయకులు తాతిరెడ్డి చలమారెడ్డి,కలశం అంజిరెడ్డి,ఎంఆర్ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి,గోరె వెంకటేశ్వరరెడ్డి, మందలపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అద్దంకిలో 207వ నేత్రదానం

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలో చుండూరి రామారావు వెంకట సుశీల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 207వ నేత్రదానం ఆదివారం జరిగింది. పట్టణంలోని విశ్వ భారతి పాఠశాల సమీపంలో నివాసముంటున్న గునుపూడి వెంకటేశ్వర్లు(74) శనివారం రాత్రి మృతి చెందాడు. ఆయన కుమారుడు నరేంద్ర మరియు కుటుంబ సభ్యుల అంగీకారంతో గుంటూరు శంకర కంటి వైద్యశాల వైద్యులు మహబూబ్ సహకారంతో మృతుని కార్నియాలను తీసి ఐ బ్యాంకు కు అందజేసినట్లు ట్రస్టు నిర్వాహకులు చుండూరి మురళి సుధాకర్ రావు తెలిపారు. ఒకరి నేత్రదానంతో చూపులేని ఇరువురికి చూపునివ్వగ లుగుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాసరావు, గునుపూడి వీరాంజనేయులు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.



# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ ఆఫీస్ నందు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 56వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి తెలియచే యడం జరిగింది. ఈ కార్యక్రమం పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 25.09.1916న ఉత్తరప్రదేశ్‌లో మధుర సమీపంలో నగ్న చంద్రిక గ్రామలో జన్మించడం జరిగింది. ఆయన చిన్న వయసులో తల్లి తండ్రి లను కోల్పోయి పూట కూలీలు ద్వారా చదువుకొని గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

ఆయన ఆర్ఎస్ఎస్‌లో చేరి అధ్యక్షులుగా పని చేశారు,ఆయన హిందూ భావజాలం ఎక్కువ ఉండడం తో ఆయన 1968 ఫిబ్రవరి 11 జైలులో హత్య చేయ బడడం చాలా బాధాకరం, ఆయన సేవలకు గుర్తింపుగా దీన్ దయాళ్ ట్రస్ట్ ,వారి జ్ఞాప కంగా అంత్యోదయ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో కరువు పని కల్పించారు. ఆయన భారతీయ జన సంఘ్ కు సిద్ధాంతాలు లేవు అని అనే వారిని నోరు ముయించడానికి ఏకాత్మక వాదం, మానవతా వాదం సిద్ధాంతం ప్రతి పాదించి అమలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, బిసి అధ్యయన కమిటీ 56 కార్పొరేషన్ కన్వీనర్ కేతి గంటల సుబ్బారాయుడు జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, నియోజక వర్గ కో కన్వీనర్ గుమ్మా రాముడు, నియోజక వర్గ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ఇంఛార్జి కమలపాటి చంద్ర మోహన్, నియోజక వర్గ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, పట్టణ బీజేపీ జనరల్ సెక్రెటరీ మునగ నూరి రామకృష్ణ, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ట్రెజరీ నూకల శ్రీనివాసులు, బీజేపీ నాయకులు బాజీ, కాశిరావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ సీతమ్మ ను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి మున్సిపాలిటీలోని ఏడవ వార్డు కౌన్సిలర్ మొండితోక సీతమ్మ చేతికి చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. అదే వార్డుకు చెందిన పసుమర్తి జీవన్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వారి స్వగృహానికి వెళ్లి జీవన్ ను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## మాజీ సర్పంచ్ వెంకట రామిరెడ్డి మృతికి దద్దాల సంతాపం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంకణపాడు మాజీ సర్పంచ్ శ్యామల వెంకట రామిరెడ్డి నిన్న రాత్రి మృతి చెండటంతో విషయం తెలుసుకున్న వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ వారి స్వగ్రామం అగ్రహారం వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసే నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలియ జేశారు. భగవంతుడు వారి కుటుం బానికి మనోధైర్యాన్ని ప్రసాదిం చాలని వేడుకున్నారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ నాయకులు జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైసీపీ నాయకులు నాగూర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కటికల వెంకటరత్నం, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ వెంకట రామిరెడ్డికి ఉగ్ర సంతాపం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కంకణం పాడు మాజీ సర్పంచ్ శ్యామల వెంకట రామిరెడ్డి నిన్న రాత్రి మృతి చెండటంతో విషయం తెలుసుకున్న టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే డా.ఉగ్ర వారి స్వగ్రామం అగ్రహారం వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమం మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## నరసమ్మ మృతికి దద్దాల సంతాపం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామగోపాల్పురం దండుగ నరసమ్మ మృతి చెండటంతో విషయం తెలుసుకున్న వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ వారి స్వగ్రామం గోపాలపురం వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసే నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైసీపీ నాయకులు నాగూర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కటికల వెంకటరత్నం, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆదర్శ్ కపుల్స్ దుప్పట్లు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా ఆలయం నందు అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. కుంకుమ పూజకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వాసవి క్లబ్ ఆదర్శ్ కపుల్స్ మార్కాపురం వారి ఆధ్వర్యంలో సాధు వులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఆదర్శ్ కపుల్స్ ప్రెసిడెంట్ కందూరి రవికుమార్, రమ్య శిరీష దంపతులు, జనరల్ సెక్రటరీ గ్రంధిశిల సురేష్ బాబు సుభాషిణిల దంపతులు, వాసవి క్లబ్ యూత్ ప్రెసిడెంట్ బైసాని శ్రీనివాసులు, వాసవి క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టిడిపి సీనియర్ నాయకులు మృతికి ఉగ్ర సంతాపం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు దేసిరెడ్డి రత్నారెడ్డి నిన్న అనారోగ్య కారణం చేత మరణించటం జరిగింది. మరణ విన్న పార్టీ ఇంచార్జి, మాజీ శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి వారి స్వగ్రామం నాగిరెడ్డిపల్లికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి పార్టీ జెండా ను కప్పి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇవ్వటం జరిగింది. ఈయన వెంట మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకళ వెంకటేశ్వర్లు రెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్‌లు కొండూ విజయభాస్కర్ రెడ్డి, రావూరి వెంకట రెడ్డి, మరపగుంట్ల మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీనివాసులు, కొండు శ్రీనివాసులు రెడ్డి, జి.సుబ్రహ్మణ్యం, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గిద్దా గురుస్వామి, అనిశెట్టి పండు, మితికెల లింగరాజు, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బద్ధిపూడి లోకయ్య, మడతల రమణయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతులకు నివాళులర్పించిన ఇంచార్జ్ హనిమి రెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: వేరువేరు కారణాలతో ఆదివారం మృతి చెందిన ఇరువురి భౌతిక కాయాలను వైఎస్‌ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి సందర్శించి నివాళు లర్పించారు. మండలంలోని శంఖవర ప్పాడు గ్రామానికి చెందిన మేడగం సుబ్బారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఇంచార్జ్ హనిమిరెడ్డి మృతిని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కుంకుపాడు గ్రామానికి చెందిన మువ్వల వనజ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట అద్దంకి పట్టణ మరియు మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు తదితరులు ఉన్నారు.





## ఘనంగా పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో జన సంగ్ జాతి అధ్యక్షులు అంత్యోదయ నినాదం మార్గదర్శకులు పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని పాల్గొని నేటితరం నాయకులందరూ దీన్ దయాల్‌ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడలలో నడవాలని వారి ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్యల లక్ష్మి జీవి రెడ్డి, ఎం.వాసవి ప్రియ, కాటకం రంగారావు, వెంకట్ రెడ్డి, నాగరాజు, కరీం బాషా, జాషువా తదితరులు పాల్గొన్నారు.



**గిద్దలూరు ..**

భారతీయ జనతా పార్టీ ఆఫీసు నందు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిడతల రమేష్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పల్లెకు పోదాం అనే కార్యక్రమము దేశవ్యాప్తంగా, ఆంధ్రప్రదేశ్‌లో 21 వేల పంచాయతీలలో జరపటం జరిగినది. ఇందులో భాగంగానే ఆదివారం గ్రామంలో చివరి రోజు రాజుపేట గ్రామంలో నిర్వర్తించారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశలతో పాటు ఆయన సిద్ధాంతాలను కూడా ప్రజలందరికీ వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పి డుదల రమేష్ రెడ్డి గిద్దలూరు అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, గిద్దలూరు రూరల్ అధ్యక్షుడు కాకునూరు తిరుపాల రెడ్డి, రాష్ట్ర 56 బీసీ కార్పొరేషన్ కన్వీనర్ కేతి గుంట్ల సుబ్బరాయుడు, మైనార్టీ మోర్చా మహిళా నాయకురాలు షేక్ ముతహర్ సుల్తాన ఈ కార్యక్రమంలో పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా అక్రమ కట్టడాలు చేపడితే చర్యలు

### - మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు చేపడితే ప్రభుత్వ పరంగా శాఖా పరమైన చర్యలు తీసుకుం టామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం 10వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణములో ప్రజలకు ఇబ్బంది లేకుండా నూతన ఇండ్ల నిర్మాణాలకు ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలన్నారు. అలా అప్రూల్ లేకుండా నూతన గృహాలు, షాపులు నిర్మించినట్లయితే ప్రభుత్వ పరమైన చర్యలతో మున్సిపాలిటీ అధికారులు ద్వారా నోటీసులు దాఖలు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వార్డు ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మురికి నీరు నిల్వ లేకుండా చూడాలని పారిశుధ్య కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్ఎన్ రసూల్, మన్సూర్, సచివాలయం, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రోటోకాల్‌పై కలెక్టరుకు పిర్యాదు చేస్తా...

### – ఎర్రగుడిపాడు సర్పంచ్ ఆర్.హేమలత



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః శిలాఫలకంపై ప్రొటోకాల్ ప్రకారం సర్పంచ్‌గా తన పేరు వేయలేదని, ప్రోటోకాల్‌పై జిల్లా కలెక్టరుకు పిర్యాదు చేస్తానని ఎర్రగుడిపాడు సర్పంచ్ ఆర్.హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ తెలిపిన వివరాలు చీమకుర్తి మండలంలోని తొర్రగుడిపాడు మరియు ఎర్రగుడిపాడు గ్రామాలకి కలిపి ఒక సచివాలయం ఉందని, శనివారం రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ రెండు గ్రామాలకు సంబందించిన నూతన సచివాలయ భవనాన్ని ప్రారంబించారని, ఎర్రగుడిపాడు సర్పంచ్ ఆర్.హేమలత అయిన నన్ను కూడా కనీసం సచివాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం కాని పిలుపుగానీ లేదని, అంతేకాకుండా శనివారం ప్రారంబించిన నూతన సచివాలయం నందు ఏర్పాటు చేసిన శిలాఫలకంలో తొర్రగుడిపాడు సర్పంచ్ పేరు వేసి ఎర్రగుడిపాడు సర్పంచ్ అయిన నా పేరు కనీసం ప్రోటోకాల్ పాటించకుండా శిలాఫలకం నందు పేరు వేయకుండా అవమానపరచినారని, కనీసం అధికారులు కూడా స్పందించలేదు. దీనిపై ఎర్రగుడిపాడు ప్రజలు మండిపడుతున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని ప్రజలు అంటున్నారని, ప్రోటోకాల్‌పై కలెక్టరుకు సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో పిర్యాదు చేసి మాకు న్యాయం జరిగేవరకు గ్రామ ప్రజల తరుపున పోరాటం చేస్తామని ఎర్రగుడిపాడు సర్పంచ్ ఆర్.హేమలత ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీలకు రాజ్యాధికారం : ఎమ్మెల్యే స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీలకు రాజ్యాధికారం దక్కిందని ఎమ్మెల్యే స్వామి అన్నారు. ఆయన ఆదివారం సాయంత్రం కొండపిలో నిర్వహించిన జయహో బీసీ సభకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బీసీలకు స్థానిక సంస్థల నుంచి, రాష్ట్ర మంత్రి వర్గంలో పదవులు ఇచ్చి గౌరవం ఇచ్చిన పార్టీ టీడీపీ అన్నారు. ప్రస్తుత అధికారంలో ఉన్న ప్రభుత్వంలో అధినేత శాసనం రాజ్యమేలుతుందాన్నారు. ముఖ్యమంత్రి అనుయాయులకు మాత్రమే పదవులు కల్పించారన్నారు. కాని టీడీపిలో పార్టీ అభివృద్ధికి, ప్రజాసంక్షేమం కోసం కష్ట పడిన వారికి పదవులు ఇచ్చారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులు విలవిలాడి పోతున్నారని ఆరోపించారు. అంతేకాక, గ్రామాల్లో వీధి దీపాలు కూడా వేయించలేని స్థితిలో ప్రస్తుతం సర్పంచులున్నారని ఎద్దేవా చేసారు. అభివృద్ధి శున్యంగా మారిందని విమర్శనస్త్రాలు సంధించారు. బీసీ లను అన్ని రకాలుగా ఆదరించిన ప్రభుత్వం తెలుగు దేశం అని గుర్తు చేశారు.. మళ్ళీ అటువంటి మంచి రోజులు రావాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికలో తెలుగు దేశం పార్టీ కి ఓటు వేసి గెలిపించాల్సిన భాద్యత ప్రతి ఒకరిపై ఉందన్నారు. మండలంలో రోడ్ల పరిస్థితి అధ్వనంగా మారిందన్నారు. టీడీపీ హయాంలో కొండపి నుంచి తిరుపతి, గుంటూరు వంటి పట్టణాలకు ఆర్టీసీ బస్సులు నడిఛాయని, ప్రస్తుతం అవి నిలిచి పోయాయాన్నారు. సామాన్యులు ఆర్టీసీ సేవలు తాగాయాన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీ కులాల వారికి కులవృత్తులను అందరించే విధంగా అనేక సంక్షేమ ఫలాలు అందించారాని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను తుంగలో తోకారని అన్నారు. ఉద్యోగస్తులను సైతం దగా చేసిందని విమర్శించారు. ప్రస్తుత ఇంచార్జి తీరును ఎమ్మెల్యే విమర్శించారు. టీడీపి హయాంలోనే కొండపి నియోజకవర్గం అభివృద్ధి చెందిందన విషయం గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కొండపి నియోజకవర్గ అభివృద్ధి శున్యం అని విమర్శించారు. మళ్ళీ రామ రాజ్యం రావాలంటే.. ప్రజలందరూ తెలుగు దేశం ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య,మండల పార్టీ అధ్యక్షులు



యలమందనాయుడు మాజీ ఎంపీపీ దేపూరి రత్తమ్మ, జిల్లా బీసీ సంగం అధ్యక్షుడు బ్రహ్మయ్య, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి దేపూరి మస్తాన్, నాయకులు నారాయణ స్వామి, పలు గ్రామాల నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ కళా జాతరను జయప్రదం చేయండి

పొదిలి ,మేజర్ న్యూస్ : నేడు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ కళా జాతరను విజయవంతం చేయాలని జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ జె రమణయ్య కోరారు. ఆదివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో జిల్లా జేవివి ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి అధ్యక్షతన సోమవారం కళాజాత కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ జె రమణయ్య మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 7 గంటల నుండి 10 గంటల వరకు పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత ఎం జరుగుతుందని,కళా జాత కార్యక్రమం లో సైన్స్ మ్యాజిక్ షో ,సైన్స్ ప్రయోగాలు, సైన్స్ నృత్య రూపాలు, సైన్స్ పాటలు మరియు సమాజంలో జరిగే అనేక మోసాల గురించి, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలను చైతన్య పరచ డానికి అనేక కార్యక్రమాలు నిర్వహించ బడతాయన్నారు. కార్యక్రమంలో 30 మంది కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి బి దేవ ప్రసాద్ మాట్లాడుతూ కళాజాత కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరమని చెప్పారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్





పంగులూరు, మేజర్‌న్యూస్: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవలే మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని నూజిళ్ళపల్లి గ్రామంలో గంగా నాగమ్మ దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామంలోనే విప్పర్ల నాగేశ్వరరావు ఇటివల మృతిచెందగా వారి నివాసానికి ఎమ్మెల్యే రవి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కరి వెంకట సుబ్బారావు, మాజీ సర్పంచ్ గొట్టిపాటి కాజా స్వామి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెనుకొండ యాత్ర



వేటపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆదివారం వేటపాలెం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుండి పొన్నూరి రమేష్ కుమార్ వాసవి ఆధ్వర్యంలో పెనుగొండ యాత్రకు బయలుదేరి వెళుతున్న వాసవి మాల ధారణ ధరించిన ఆర్యవైశ్య సభ్యులకు వాసవి క్లబ్స్, వేటపాలెం వారి ఆధ్వర్యంలో పండ్లను పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ప్రత్తి ముత్తు కుమరన్, కార్యదర్శి శ్రీరామ్ గోవర్ధన్, వైశ్య సంఘం అధ్యక్షులు కోడూరి రామకృష్ణ, ప్రత్తి నాగలక్ష్మి, కోశాధికారి, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్వి ఎన్.3కపుల్స్ కేసీజీఫ్ చుండూరి సురేష్, కేసీజీఫ్ డిస్టిక్ ఇంచార్జ్ విఎన్ఎల్ కేసీజీఫ్ చుండూరు గాయత్రి, క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ విఎన్. కేసీజీఫ్ కోడూరి రామలింగేశ్వరరావు, వాసవి క్లబ్, వనిత వైష్ణవి క్లబ్, స్మార్ట్ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్ వాసవి క్లబ్ సభ్యులు అందరూ పాల్గొనటం జరిగినది.

## జడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహావిష్కరణ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1980-1981 సంవత్సరంలో సుమారు 44 సంవత్సరాలు అప్పట్లో పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక చేయాలని ఉద్దేశంతో ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం జరిగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు సరస్వతి విగ్రహావిష్కరణ కంప్యూటర్ మండపము లాంటి పాఠశాలకు బహుకరణ చేపట్టారు. ఆదివారం అప్పట్లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. తొలుత పాఠశాల ఆవరణంలో ఉన్న రాధా కృష్ణ విగ్రహాన్ని పూలమాల వేసిన వారు అర్పించారు అభివృద్ధికి సహకరించి దాతలకు శిలాఫలకాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ సుమారు 44 సంవత్సరాల క్రితం ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ పాఠశాలకు గుర్తించుకుని ఈ పాఠశాలకు డొనేషన్ ఇవ్వడం ఈ పాఠశాల అభివృద్ధికి సహకరించడం పేరుపేరునా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టినందుకు దీనికి సహకరించిన పూర్వ విద్యార్థి జరుగుమల్లి గ్రామ పెద్ద డి.శంకర్ రెడ్డి సహకారంతో ఇక్కడ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. శంకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు సహకారంతో అవసరమని హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు. అయితే 44 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మళ్లీ అందరూ కలవడం శంకర్ రెడ్డి కళ నిజమైనట్టు హెచ్ఎం తెలిపారు. అనంతరం శంకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.



## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని అమ్మవారికి మొక్కలు చెల్లిం ఈ మొక్కులు చెల్లించుటకు మండలంలోని పలు గ్రామాలతో పాటు పక్క మండలాలైన సింగరా యకొండ, టంగుటూరు, కందుకూరు, కొండేపి, పొన్నలూరు, మర్రిపూడి మండలం నుంచి అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయంలో చేరుకుని మొక్కులు చెల్లించారు. అమ్మవారి దర్శనానంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంచిపెట్టినట్టు ఆలయ ఈవోఆర్ శివశంకర్ తెలిపారు.

# వైసీపిని వీడిన ఆరిఫ్

## 30కుటుంబాలతో దామచర్ల సమక్షంలో టిడిపి తీర్థం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేయాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఒంగోలు నగరంలోని 4వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు షైక్ ఆరిఫ్ ఆ పార్టీని వీడారు. ఆదివారం 30 కుటుంబాలతో దామచర్ల సమక్షంలో టిడిపిలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్త్ డైరెక్టర్ డా. పద్మావతితో రాజారావు భేటీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతిని గుంటూరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినుకొండ రాజారావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించమని కోరారు. రాజారావు సూచించిన ఉద్యోగుల సమస్యలపై డైరెక్టర్ పద్మావతి సానుకూలంగా స్పందించారు.







# టిడిపికి రజకులు అండగా నిలవాలి

**టిడిపితోనే రజకుల అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యత సాధ్యం**

**రజకుల ఆత్మీయసభలో దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి రజకులు అండగా నివాలని, టిడిపితోనే రజకుల అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యత సాధ్యమని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం రజకుల ఆత్మీయ సభా సమావేశం ఒంగోలులోని పాటిబండ్ల గోపాలస్వామి కల్యాణ మండలంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాదిలి శ్రీనివాసరావు వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, ఎమ్మెల్సీ రామారావు, ఎస్ఎన్‌పాడు మాజీ శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్‌లు హాజరైయ్యారు. అనంతరం జరిగిన సభలో దామచర్ల మాట్లాడుతూ రజకులు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా వెనక బడ్డారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తద్వారా టిడిపి పాలనలో రజకులు అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సాధికారిక కమిటీ కన్వీనర్ జీ. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 38వ డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు

**వైసీపి నేతల కనుసన్ననల్లో మున్సిపాలిటీ**

**అక్రమ కట్టడాలపై ఫోన్లు చేసినా స్పందించని మున్సిపల్ సెక్షన్ అధికారులు**

**జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసీపి ముఖ్య నేతల కనుసన్నల్లో ఒంగోలు నగరంలో ఆక్రమణ కట్టడాలు, సెటిల్‌మెంట్లు ఎక్కువైయ్యాయని జనసేన నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ ఆరోపించారు. ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా మలగా ఆరోపించారు. 38వ డివిజన్‌లో కొన్ని అక్రమ కట్టడాలతో పాటు అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయి. అక్రమ కట్టడాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే అనుచరులు కట్టుకోమన్నారని సమాధానం చెబుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫోన్లు చేసినా వారి నుండి సరైన సమాధానం రాలేదన్నారు. కర్నూల్ రోడ్డులోని ఓ హోటల్ యజమాని ఎటు వంటి అనుమతులు లేకుండా డివైడర్‌ను తొలగించారు. మున్సిపాలటీకి సంబంధం లేకుండా డివైడర్లు వేశారు. ఏ డిపార్టుమెంట్ వారు కూడా వారిని ప్రశ్నించలేక పోయారు. వారిని అడిగితే వారు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలం వెల్లదీస్తున్నారు. అంతే కాకుండా ఫోన్లు కూడా ఎత్తడం లేదన్నారు. డివిజన్ సచివాలయ కార్యాలయం అధికార, సిబ్బంది కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కార్పొరేటర్ అనే గౌరవం కూడా ఇవ్వకుండా ఇష్టమెచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపి నేతలు మున్సిపల్ యంత్రాంగాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకొని కాసులు దండుకుంటున్నాడని మలగా ఆరోపించారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతారు, కాని ప్రభుత్వ అధికారులు మాత్రం ప్రభుత్వ నిబంధనలు లోబడి పని చేయాలి, లేదంటే భవిష్యత్తులో ఇబ్బందులు పడుతారని మున్సిపల్ అధికారులను కార్పొరేటర్ మలగా రమేష్ హెచ్చరించారు.

# పార్టీలోనే ఉంటూ... పార్టీకి ద్రోహం చెయ్యను

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని**

**అనంతవరం సచివాలయం రాష్ట్రానికి ఆదర్శం**

**జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్**



టంగుటూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రానున్న ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు ఎలాంటి పరిస్థితుల్లో ద్రోహం చేయనని మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అనంతరం గ్రామంలో కోటినలపై లక్షల రూపాయలు వ్యయంతో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేడ్ సచివాలయ ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి బాలినేని, రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఆదిమూలపు సురేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గానికి కుడి ఎడమల వైపులోనున్న కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గ వర్గాలలో రానున్న ఎన్నికలలో పార్టీ బలపరిచిన వైకాపా అభ్యర్థులు ఓడిపోతే తాను ఏదో చేసేనని అనుకుంటారని తెలిపారు. పార్టీలోనే ఉంటూ పార్టీకి ద్రోహం చేసే మనస్తత్వం తనది కాదు అని తెలిపారు. కొండపి, సంతనూతలపాడు నియోజక వర్గాలు రెండు గెలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొండపి నియోజకవర్గం టిడిపికి కంచుకోట అని అనటం ఏమాత్రం బావి కాదని గతంలో కొండేపిలో తాము గెలిచామని తెలిపారు. రానున్న ఎన్నికలలో కొండపిలో విభేదాలు పెట్టుకోకుండా మంత్రి సురేష్‌ని గెలిపించాలని, ఇది నా గుండెల్లో నుండి వస్తున్న మాటలని తెలిపారు. రెండు నెలలు కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించి తిరిగి రాష్ట్రంలో అధికారం చేపట్టేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలిపారు. అనంతవరం గ్రామంలో ఇంటిగ్రేడ్ సచివాలయం అద్భుతంగా నిర్మించారని తెలిపారు. జగనన్న సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి వాలంటీర్లను ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ప్రజా సంక్షేమం కోసం జగనన్న కృషి చేస్తున్నట్లు అని తెలిపారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ అనంతవరం సచివాలయం నూతన నిర్మాణం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన తెలిపారు. అనంతవరం గ్రామంలో నూతన సచివాలయం ప్రారంభోత్సవంతో పాటు సీసీ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. రానున్న ఎన్నికలలో కొండపిలో వైకాపా జెండా ఎగరేసి జగనన్నకు కానుక ఇద్దామని తెలిపారు. అలాగే పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో వైకాపా విజయం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, వైకాపా మండల శాఖ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరి, జడ్పీటిసి అరుణ, పంచాయతీ రాజ్ ఈఈ, వై.కోటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కసుకుర్తి అనిల్, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు లింగంగుంట రవి, పి.వెంకట్రావు, సర్పంచ్ శివరామరాజు, వైకాపా నాయకులు ఏవిఎస్ రాజు, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం ముఖద్వారమున భారతరత్న అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను మాజీ మంత్రి బాలినేని, మంత్రి సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# ఉద్యోగ హక్కులను కాలరాస్తున్న నాయకులు నైతిక బాధ్యత వహించాలి: వినుకొండ రాజారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగ హక్కులను కాలరాస్తున్న నాయకులు నైతిక బాధ్యత వహించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు అన్నారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా పలు విషయాలు మాట్లాడారు. జాయింట్ స్టాప్ కౌన్సిల్ సంఘాలు 11వ పిఆర్సిలో సాధించింది ఏమీ లేకపోయినా, నాయకత్వం నిలుపుకోవడం కోసం రకరకాల ఎత్తులు చీప్ ట్రిక్స్ ప్లే చేస్తూ ఉద్యోగుల హక్కులను కాల రాశారని అన్నారు. ఇక అంతిమంగా 12వ తేదీన ప్రభుత్వంతో జరుగు సమావేశంలో ఉద్యోగులకు రావలసిన వాటిని మాట్లాడుతారని,ఇప్పిస్తారని ఎటువంటి ఆశ లేదని ఉన్నటువంటి కూడా పోగొట్టొద్దని నైతిక బాధ్యత వహించాల్సిన నాయకులు చీప్ ట్రిక్స్ ప్లే చేస్తూ నాయకత్వం నిలుపుకోవడం కోసం ఉద్యోగ హక్కులను కాల రాస్తున్నారని 12వ పిఆర్సికైనా వీరి బారి నుండి ఉద్యోగులకు వెలుసు బాటు కావాలని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచనలు చేసి నాయకుల బారినుండి కాపాడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం కొత్త డీఎస్సీని ప్రకటించాలి

**జిల్లాలోని మంత్రుల ఇళ్ల ముట్టడిస్తాం**

**యువజన కాంగ్రెస్ జాతీయకార్యదర్శి బిఆర్ గౌస్ పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం కొత్త డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని మంత్రుల ఇళ్ల ముట్టడించాలని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బిఆర్ గౌస్ పిలుపునిచ్చారు. ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా పలు విషయాలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఈ రాష్ట్రంలో ఉన్న యువతకు కల్లబొల్లి మాయమాటలు చెప్పి వైసీపీ ప్రభుత్వం ఏర్పడగానే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామన్నారు. గత ఎన్నికలలో హామీ ఇచ్చిందో దాని ప్రకారం 60 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ని ప్రకటించి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 14వ తారీఖున ప్రకాశం జిల్లాలో ఒంగోలులో ఉన్నటువంటి మంత్రులు ఆదిమూలపు సురేష్, మీరుగా నాగార్జున క్యాంప్ కార్యాలయాలను ఏకకాలంలో ముట్టడిస్తామని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.ఆర్ గౌస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, దండుప్రోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాలలో శ్రీ హర్షిణి విద్యార్థుల ప్రభంజనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిసెంబర్ నెలలో జరిగిన నాగార్జున యూనివర్సిటీ మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు ఆదివారం నాడు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో శ్రీహర్షిణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. బిఎస్సీ(బిటియంబిసి) విభాగమునందు కడియం చంద్రిక



కె. ఆశీర్వాదం BA.243/300 ఎస్కే. హిప్సా BBA.251/300 బి. భవాని భాయ్ BCA.424/450 పటాన్. సబీహ BCOM.319/350 ఏ. అనూహ్య MPCS.395/400

444 / 450 మార్కులతో మొదటి స్థానాన్ని, ఇందు భాయ్ 438 / 450 మార్కులతో రెండవ స్థానాన్ని , %వీ%. పావని 437 / 450 మార్కులతో మూడవ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ(యంపిసియస్) విభాగంలో అంబటి అనూహ్య 395 / 400 మార్కులతో మొదటి స్థానాన్ని, విజయలక్ష్మి 393 / 400 మార్కులతో రెండవ స్థానాన్ని, వైష్ణవి 390 / 400 మార్కులతో మూడవ స్థానాన్ని సాధించారు, బిఎస్సీ(బిజెడ్‌సి) విభాగంలో ఆశాభాను 426 /450 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించింది, బిఎస్సీ ( ఆక్వా) విభాగంలో త్రివేణి 416 /450 మార్పులతో మొదటి స్థానాన్ని, అనిల్ 413 / 450 మార్కులతో రెండవ స్థానాన్ని సాధించారు, బిఎస్సీ( అగ్రికల్చర్ ) విభాగంలో వెంకటలక్ష్మి తిరుపతమ్మ 432 / 450 మార్కులతో మొదటి స్థానాన్ని, సాత్విక 431 / 450 మార్కులతో రెండవ స్థానాన్ని సాధించారు. బిసిఎ విభాగము నందు భవానీ భాయ్ 424 /450 మార్కులతో మొదటి స్థానాన్ని, అనూష , అర్చన 420 /450 మార్కులతో రెండవ స్థానాన్ని సాధించారు, బిబిఎ విభాగమునందు హప్స 251 /300 మార్కులతో మొదటి స్థానాన్ని, సంతోష్ 250 / 300 మార్కులతో రెండవ స్థానాన్ని సాధించారు. విభాగమునందు %ఖ%. ఆశీర్వాదం 243 /300 మార్పులతో మొదటి స్థానాన్ని, ధనుష్ యామిన్ 241 / 300 మార్కులతో రెండవ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ(యంపిసియస్) విభాగమునందు లావణ్య 393 / 400 మార్కులతో మొదటి స్థానాన్ని, సునీత 388 / 400 మార్కులతో రెండవ స్థానాన్ని, వనజ 383 / 400 మార్కులతో మూడవ స్థానాన్ని సాధించారు. మ్యాథ్స్ విభాగంలో 100 / 100 సాధించిన విద్యార్థుల సంఖ్య 20 , ఫిజిక్స్ విభాగంలో 100 / 100 సాధించిన విద్యార్థుల సంఖ్య 8, కంప్యూటర్స్ విభాగంలో 100 / 100 సాధించిన విద్యార్థుల సంఖ్య 12 , స్టాటిస్టిక్స్ విభాగంలో 100 /100 సాధించిన విద్యార్థుల సంఖ్య 7. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రవికుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కవిత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపల్ విఎల్, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఓ ర్యాంకర్ శ్రీనివాసరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## రెండు వేరువేరు ప్రమాదాల్లో నలుగురికి గాయలు







ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఊళ్ళగల్లు రెండు ప్రమాదాలు జరగగా నాలుగురు గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. దొనకొండ మండలం చందవరం గ్రామానికి చెందిన అచ్చయ్య, రాణి కెల్లంపల్లిలోని బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా పసుపుగల్లు గ్రామానికి చెందిన వడియాల అబ్రహం దర్శి తమ స్వగ్రామం వెళ్తుండగా ఊళ్ళగల్లు సచివాలయం వద్దకు రాగానే రఎదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్నాయి. దెయ్యాల అచ్చయ్య ఆయన భార్య రాణి, అబ్రహంకు తీవ్ర గాయలు అయ్యాయి. అదేవిదంగా తప్పేట నాగ భూషణం ఊళ్ళగల్లు సెంటర్‌లో టిఫిన్ చేసి రోడ్డు దాట్నుండగా ట్రాక్టర్ ఢీకొట్టింది. నాగభూషణం రెండు కాళ్ళుపై నుండి ట్రాక్టర్ వెళ్ళటంతో 108వాహనంలో ఒంగోలుకు తరలించారు.





# చంద్రబాబుకు ఆశ తప్ప ఆశయం లేదు

**- యువత భవిష్యత్తు బాగుపడాలంటే జగనన్నతోనే సాధ్యం - చెయ్యి చాసే నైజం బూచేపల్లి కుటుంబంది కాదు**

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముఖ్యమంత్రి చేయాలనే ఆశ తప్ప రాష్ట్రాన్ని, యువత ను అభివృద్ధి చేయాలనే ఆశయం లేదని దర్శి మాజీ ఎమెల్యే, వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని కూకట్ పల్లిలోని కెపిహెచ్‌బి కల్యాణ మండపంలో ఆదివారం దర్శి నియోజకవర్గం ఐటి, నాన్ ఐటి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే రకం అని, ఎవ్వరు తెచ్చిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని నేను తెచ్చనని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. యువత భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు బాగునుండాలంటే జగనన్నతోనే సాధ్యం అన్నారు. 20సంవత్సరాలు నుండి రాజకీయంలో ఉన్నామని, తాము ఎవ్వరి వద్ద చెయ్యి చాసింది లేదని, తమ కుటుంబం ప్రజలు అభివృద్ధికి కృషి



చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంకు ముందుగా సర్కిల్ గల వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.





# వచ్చే ఎన్నికల్లో ఆదరించండి

**- ఘనంగా అన్నా వెంకట రాంబాబు పరిచయ కార్యక్రమం**
**- పాల్గొన్న నాలుగు మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు**





మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ఉదయం మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు పరిచయ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా ఈ పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అన్న రాంబాబు దంపతులు పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త , గిద్దలూరు శాసనసభ్యులు అన్న వెంకట రాంబాబు మాట్లాడుతూ నన్ను ఆదరించటానికి వేలాదిగా తరలివచ్చిన నాలుగు మండలాల జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలకు, వైకాపా నాయకులకు కార్యకర్తలకు మహిళా మణులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నన్ను మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడం జరిగిందని, గతంలో నేను గిద్దలూరు శాసనసభ్యులుగా రెండుసార్లు విజయం సాధించి ప్రజలకు సేవలు అందించడం జరిగిందని, అలాగే వచ్చే ఎన్నికలలో జగనన్న రాష్ట్రానికి చేసినటువంటి సంక్షేమ పథకాలను,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వచ్చే రెండు నెలల కాలంలో అందరము కలిసికట్టుగా ఐకమత్యంతో పనిచేసి మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం అన్న రాంబాబును నాలుగు మండలాల్లోని ప్రజలు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సన్మానించారు.

## అందుల పాఠశాలలో ఉచిత రక్త పరీక్ష శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని రావి ఆంజనేయులు వీధిలో ఉన్నటువంటి గుడ్ న్యూస్ సందుల పాఠశాలలో ఉచిత రక్త పరీక్ష శిబిరము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని అపోలో రక్త శిబిరమున్ని ఏర్పాటు చేశారు. అపోలో సమస్త వారు, ముఖ్యముగా ఫ్రెండ్స్ క్లబ్ వారు అంధులైన 30 మంది విద్యార్థులకు ఒక నెలకు సరిపడా నిత్యవసరాలు అందించారు. ఈ కార్యక్రమంలో సెంట్ లూథరన్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఐ కోఆర్డినేటర్ జైశీల రావు మాట్లాడుతూ ఇటువంటి మెడికల్ క్యాంపులు జరుపుటము అందులో అందులకు జరపటం చాలా సంతోషమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ క్లబ్ తరపున పాండురంగారావు అధ్యక్ష వహించారు. ఫ్రెండ్స్ క్లబ్ ఫ్యామిలీ క్లబ్ నెంబర్ సుమారుగా 20 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంధుల పాఠశాల నిర్వాహకుడు స్వర్ణ మోహన్ రావు రక్త పరీక్ష చేయడానికి వచ్చిన అపోలో సంస్థను ఫ్రెండ్స్ క్లబ్ సంస్థను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

చీరాల, మేజర్ న్యూస్: వాహనాలు పడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ఆర్టీసీ డీఎం శ్యామలా కుమారి సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసి, పట్టణంలో అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం శ్యామలా కుమారి మాట్లాడుతూ వాహనదారులు ఇటీవల ఇష్టం వచ్చినట్లుగా వాహనాలను నడుపుతున్నారని, అతి వేగం ప్రమాధకరమని సూచించారు. రోడ్డు ప్రమాధాలలో ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరమవుతాయని సూచించారు. ఖచ్చితమైన నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాధాలు జరగవని గుర్తు చేశారు.

# ఆలమ్ని హౌస్ ను ప్రారంభించిన డా.ఆర్.శారద జయలక్ష్మి దేవి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో పూర్వపు విద్యార్థుల వసతి భవనం ప్రారంభించి మానవాళికి అన్నం పెట్టే రైతు ఆదర్శవాదియని, ఇవ్వడంలోని విలువను ప్రతి ఒక్కరూ రైతు నుంచే తెలుసుకోవాలని అన్నారు విశ్వవిద్యాలయం ఉపకులాపతి డా. ఆర్. శారద జయ లక్ష్మి దేవి. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఆలమ్ని అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్స్ ట్రస్ట్ ఫర్ కాలేజ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలమ్ని హౌస్ ను ప్రారంభిస్తూ ఆమె బి.వి.నాథ్ ఆడిటోరియంలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించదగదన్నారు. ఇవ్వడంలోని విలువను రైతు ద్వారా తెలుసుకుని పూర్వ విద్యార్థులు తమ కళాశాలలో ఆలమ్ని హౌస్ నిర్మాణానికి విరివిగా విరాళాలిచ్చి తమకు విద్య నేర్పిన కళాశాల ఋణం తీర్చుకోవడం హర్షణీయమన్నారు. విద్యా రంగమైనా, వ్యాపార రంగమైనా, శాస్త్ర సాంకేతిక రంగమైనా అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని, ముఖ్యంగా పూర్వ విద్యార్థులు వర్ధమాన విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు విశ్వవ్యాప్తంగా వివిధ పదవుల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని, ఇక్కడి విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యతోపాటు విలువలు నేర్పించడం వలన కూడా కళాశాల అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి దోహదపడిందన్నారు.ఈ సందర్భంగా ఆమె గురువులను అభినందించారు. కేవలం పది నెలల్లో ఇంత విశాలమైన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించడం ఒక చారిత్రిక ఘట్టమన్నారు. భవనాన్ని సకల సౌకర్యాలతో నిర్మించిన ఆలమ్ని హౌస్ కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ విశ్వ విద్యాలయం 2000 చ.మీ. స్థలాన్ని ఈ భావన నిర్మాణానికి కేటాయించిందని, 2023 లో నాటి ఉప కులపతి డా. ఏ. విష్ణు వర్ధన్ రెడ్డి చే శంకుస్థాపన జరుపుకుని, కేవలం పది నెలల్లో ఈ భవనాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. కళాశాల ప్రాంగంలో జాతీయ స్థాయిలో జరిగే సమావేశాలు, సెమినార్లు, వర్క్ షాపులు మరియు శిక్షణ తరగతులలో పాల్గొనేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అతిథులు మరియు పూర్వ విద్యార్థుల వసతుల కోసం ఈ భవనం నిర్మించబడిందని, భవిష్యత్తులో దీనిని అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. ఈ నిర్మాణంలో ఏ.జి.హెచ్.సి. క్లబ్ సభ్యుల సహకారం మరువలేనిదన్నారు. లక్ష రూపాయలు, అంతకు మించి విరాళమిచ్చిన సీనియర్ పూర్వ విద్యార్థులను మరియు పూర్వ ప్రాచార్యులను వేదిక మీదకు ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు. అంతకు ముందు ఉదయం 8.40 గంటలకు వ్యవసాయ సాంకేతిక సమాచార కేంద్రం నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం భవనానికి 50 లక్షల భూరి విరాళాన్ని ప్రకటించిన వి.హరిప్రసాద్ దంపతులచే నిర్వహించబడింది. రైతులకు సాంకేతిక సలహాలను ఇచ్చేందుకు ఈ రైతు సేవ కేంద్రం ఏర్పాటు చేయబడిందని, బి.యస్సీ. చివరి సంవత్సరం విద్యార్థులు అనుభవపూర్వక అభ్యాస కార్యక్రమం ద్వారా రూపొందించిన ఉత్పత్తుల విక్రయ కేంద్రం గా కూడా ఈ భవనం సేవలందిస్తుందన్నారు. ఆడిటోరియంలో తొలుత కళాశాల విద్యార్థినులు అతిథులను ఆహ్వానిస్తూ చేసిన కోలాట నృత్యం సభికులను విశేషంగా ఆకర్షించింది. ఏ.ఏ.జి.టి.సి.డి. ఎగ్జిక్యూటివ్ కమిటీ కోశాధికారి డా.వి.సీతా రాంబాబు ట్రస్ట్ ఆదాయ వ్యయ వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కమిటీ కన్వీనర్ డా.టి.వెంకట శ్రీధర్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి, మాజీ కేంద్ర మంత్రి డా.ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా.జి.కరుణా సాగర్,రిజిస్ట్రార్ డా. జి.రామారావు, కమిటీ సభ్యులు డా.కె.సుశీల, డా. వి. జ్యోతి, శ్రీమతి కె.హేమ, డా. ఎం.రవి బాబు, బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నా రాంబాబును కలిసిన పొదిలి వైసీపీ నాయకులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం సమన్వయకర్తగా నియమితులైన శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు పరిచయ వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపినాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో కలిసి పరిచయం చేసుకున్న పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, వైకాపా జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ అఫ్రోజ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద బొమ్మలాపురంలో మంచినీటి బోరు నిర్మాణం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలో ఇటీవల మంచినీటి ఎద్దడి తీవ్రంగా మారడంతో అందుకు స్పందించిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఏర్పాటు చేసిన నిధులతో మంచినీటి బోరును ఆదివారం నాడు నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మంచినీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని ఎంపీ ఈ నిధులను ఏర్పాటు చేయడం అందుకు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి తాడిపత్రి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన ఎస్సైగా దేవకుమార్ బాధ్యతలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల ఎస్సైగా ఎం.దేవకుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని కురిచేడు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై సంతనూతలపాడుకు వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న సి.ఆంజనేయులు ఒంగోలు ఎస్పీ ఆఫీసర్ కార్యాలయంకు బదీలయ్యారు. అనంతరం ఎస్సై ఎం.దేవ కుమార్, నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జునను మర్యాదపూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సైకిల్ తొక్కుతూ దేవి రెడ్డి రాజా రామిరెడ్డి ప్రచారం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల గ్రామానికి చెందిన దేవి రెడ్డి రాజరామిరెడ్డి కనిగిరిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో సైకిల్ తొక్కుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం మన చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రి చేయటం కోసం, కనిగిరిలో ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపు కోసం సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు.

# ఉచిత మంచినీటి సరఫరా



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలో మంచినీటి ట్యాంకర్లను ఇటీవల నిలుపుదల చేయటంతో కొన్ని గ్రామాలలో మంచినీటి సమస్య తీవ్రంగా మారింది. ఈ ట్యాంకర్ల కొనసాగింపునకై ఎర్రగొండపాలెం వైసిపి ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి వివిధ గ్రామాల ప్రజలు సమస్యను తీసుకెళ్లడం జరిగింది. అందుకోసం ఆయన గత వారం రోజులుగా మంచినీటి సమస్యలు తీర్చాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కార్యాలయానికి తిరుగుతూ ఉండడం సమస్య పరిష్కారం కొరకు కొంత సానుకూల అవకాశం ఏర్పడటంతో మరల ప్రభుత్వం తిరిగి నీటిని తోలే వరకు గ్రామాలలో మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని మండలంలోని ముఖ్య కార్యకర్తలకు చంద్రశేఖర్ సూచించడంతోఆయన సూచనల మేరకు మండలంలో పలు గ్రామాలలో మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి ఉచితంగా మంచి నీరు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా దోర్నాల శివారు ప్రాంతాలలో గ్రామ ఉపసర్పంచ్ దూదేకుల రసూల్ ఆధ్వర్యంలో ట్యాంకర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా టాంకర్లు ఏర్పాటు చేసి మంచి నీటిని అందిస్తుండ డంతో సమన్వయకర్త తాడిపర్తి చంద్రశేఖర్ కుగ్రామాల నాయకులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## భక్తితో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఆదివారం వాసవి మాత దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం 7 గంటలకు దేవస్థానం వద్ద కు మహిళలు,కన్యాలచే ఊరేగింపులతో బింది తీర్థంగం తెచ్చి అమ్మవారి మూల విరాటకు అభిషేకాలు నిర్వహించి, పంచామృతాలతో అభిషేకంగావించారు. అమ్మవారికి102 మంది మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సాయంత్రం శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి ఆర్గనైజర్లు తూనుగుంట్ల చాముండేశ్వరి, కోట సంధ్యారాణి ల ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి పారా యణా,వాసవి పాటలు ఆలపించబ ద్దాయి.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలను దేవాలయ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా పర్యవేక్షించారు.

# జంపనిలో టీడీపీలోకి భారీ చేరికలు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: వేమూరు మండలం జంపని గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలో ముస్లిం మైనార్టీలు భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించి షేక్ మస్తాన్వలి,షేక్ ఖాదర్ వలీ,షేక్ మహబూబా,షేక్ జానీ,షేక్ కరీముల్లా తదితర 40 కుటుంబాలు టిడిపిలో చేరారు.ఆనందబాబు వారికి పార్టీ కండువా లు కప్పి సాదరంగా పార్టీలో నికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ సంక్షేమం పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలను దోచుకుందన్నారు.జగన్మోహన్ రెడ్డి పార్టీకి ఒక సిద్ధాంతం లేదని పార్టీ కోసం పనిచేసిన వారికి అన్యాయం జరిగిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు బలైన అనేకమంది చంద్రబాబు పాలన కోరుకుంటూ టిడిపిలోకి చేరుతున్నారని తెలియజేశారు. చంద్రబాబు నాయకత్వం లోనే రాష్ట్ర అభివృద్ధి,నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని,రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమం జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అందరం సమన్వయంతో పనిచేసి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు.కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు దండే సుబ్బారావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, ఇక్కుర్తి నాగయ్య,పార్టీ నాయకులు షేక్ హనీఫ్,కొడాలి వెంకట్రావు,వేల్పుల రవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భట్టిప్రోలు మండల పరిధిలోని సూరేపల్లి,కోనేటిపురం, తాతావారి పాలెం, పెరవలి,తదితర గ్రామాలలో పలు కుటుంబాల వారు ఆనందబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

# ఏ.పి.జి.ఈ.ఎ ఎన్నిక

దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సంఘం ఎన్నికలు ప్రశాంతి హై స్కూల్‌లో ఆదివారం జరిగాయి. దర్శి తాలూకా ఉద్యోగులు రెండో పర్యాయం ఎన్నికలు ఆదివారం జరిగాయి. జిల్లా ఎన్నికల అధికారులు సమక్షంలో 20సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా ఎన్.వి సుబ్బారెడ్డి, కార్యదర్శిగా బి.మస్తాన్ నాయక్, ట్రెజరర్‌గా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ సక్ర నాయక్ ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా విజయభాను, పాండు రంగ రెడ్డి వ్యవహరించారు. అనంతరం జనవరి 26న ఉత్తమ అధికారులుగా అవార్డు అందుకున్న 16మందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర కుమార్, ఉపాధ్యక్షులు మసూద్ అలీ, రామ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## గోరంట్ల ఆధ్వర్యంలో టీడీపీలోకి మొదలైన చేరికలు



కురిచేడు మేజర్‌న్యూస్: టిడిపి సీనియర్ నాయకులు, శ్రీ హర్షిని కళాశాలల అధినేత గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో కురిచేడు మండలం నుండి టిడిపిలోకి చేరికలు మొదలయ్యాయి. ఆవులమంద పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన పది కుటుంబాలకు పైగా టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా గోరంట్ల రవికుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి రావడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందని, ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తాను ముందుంటానని ఎస్సీ కాలనీవాసులకు గోరంట్ల వారికి భరోసా కల్పించారు.

## టీడీపీ జనసేన అభ్యర్థులను గెలిపించాలి: గరికపాటి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రం బాగుపడాలన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్న టిడిపి, జనసేన అభ్యర్థులను గెలిపించాలని దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. ముండ్లమూరులో జరిగిన వివిధ కార్యక్రమంలో గరికపాటి పాల్గొన్నారు. ఆగ్రామానికి సీనియర్ జర్నలిస్ట్ మురళి కుమారుడు బ్రహ్మ వెంకట సాయి కుమార్, నవ్య వివాహ కార్యక్రమం నకు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.







# మార్కాపురంలో అన్నా రాంబాబు పరిచయ కార్యక్రమం

మార్కాపురం మేజర్‌న్యూస్: ఘనంగా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు పరిచయ కార్యక్రమం.లి కార్యక్రమంలో పాల్గొన్న నాలుగు మండలాల వైకాపా నాయకులు కార్యకర్తలు. మార్కాపురం,మేజర్ న్యూస్. పట్టణంలోని స్థానిక ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ఉదయం మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు పరిచయ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పరి చయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త మార్కాపురం శాసనస భ్యులు కుందూరు నాగార్జున రెడ్డి, మాజీ శాసనస భ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా ఈ పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అన్న రాంబాబు దంపతులు పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం జరిగిన పరిచయ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు గిద్దలూ రు నియోజకవర్గ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నన్ను గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించటం జరిగిందని అలాగే అన్నా వెంకట రాంబాబును మార్కా పురం నియోజ కవర్గ సమన్వయకర్తగా నియమించడం జరిగిందని, ఏది ఏమైనప్పటికీ అందరము కలిసికట్టుగా పనిచేసి అందరము కలిసిమెలిసి ఐకమత్యంతో జగనన్న చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు వివరించి ఈ రెండు నెలల కాలము కష్టపడి పనిచేసి మరల జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుం దామని తెలిపారు. మార్కాపురం నియోజకవర్గ సమన్వ యకర్త , గిద్దలూరు శాసనసభ్యులు అన్న వెంకట రాంబాబు మాట్లాడుతూ నన్ను ఆదరించటానికి వేలాదిగా తరలివచ్చిన నాలుగు మండలాల జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలకు మరియు వైకాపా నాయకులకు కార్యకర్తలకు మహిళా మణులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నన్ను మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడం జరిగిందని, గతంలో నేను గిద్దలూరు శాసనసభ్యులుగా రెండుసార్లు విజయం సాధించి ప్రజలకు సేవలు అందించడం జరిగిందని, అలాగే వచ్చే ఎన్నికలలో జగనన్న రాష్ట్రానికి చేసినటువంటి సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు వివరించి, వచ్చే రెండు నెలల కాలంలో అందరము కలిసికట్టుగా ఐకమత్యంతో పనిచేసి మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం అన్న రాంబాబును నాలుగు మండలాల్లోని ప్రజలు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు సన్మానించారు.









# ఆసరా చెక్కుల పంపిణీ ప్రభుత్వ కార్యక్రమమా!

- అధికార పార్టీ కార్యక్రమమా!
- అధికారులు సమాధానం చెప్పాలి?
- తూనుగుంట్ల సాయిబాబా

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు వడ్డీ మాఫీ "ఆసరా" పథకం చెక్కుల పంపిణీ చేసే కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమ మా!లేక అధికార పార్టీ కార్యక్రమమా!సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత శనివారం స్థానిక రథం సెంటర్లో మెయిన్ రోడ్డు ను దిగ్బంధం చేసి వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారని,ఈ కార్యక్రమం అధికార కార్యక్రమం అయితే ఏ విధమైన ప్రజా ప్రాతినిధ్య హోదా లేని వ్యక్తి ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం,చెక్కులు పంపిణీ చేయడం పట్ల ఆయన ఆక్షేపణ వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా మార్చటాన్ని సాయిబాబా ఖండిస్తూ అధికారులు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలు సముద్రపు ఉప్పెనలా సభకు హాజరయ్యారని,వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త గౌరవనీయులు వరికూటి అశోక బాబు చెప్పడం విచిత్రంగా ఉందన్నారు.డ్వాక్రా గ్రూపు సభ్యులు సభకు హాజరై,సంతకాలు పెట్టాలని, రాకపోయినా,సంతకాలు పెట్టకపోయినా ఆయా గ్రూపు సభ్యులకు చెక్కులు ఇవ్వబడవని యానిమేటర్ల చేత బెదిరించి, ప్రలోభాలకు గురిచేసి మహిళలను సభలకు తీసుకురావడం గొప్ప కాదని సాయిబాబా ఎద్దేవ చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభలకు లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా" రా కదలిరా " సభలకు వస్తున్నారని,వైసీపీ నాయకులు వాపును చూసి బలుపు అనుకోవడం పొరపాటన్నారు. అధికార పార్టీ సభలలో ప్రభుత్వ యంత్రాంగం,అంగన్వాడీ వర్కర్లు, ఆశా కార్యకర్తలు,పోలీసులతో జనాలను బలవంతంగా తరలించడం లోకమంతట తెలుసన్నారు. అధికార పార్టీ అరాచకాలను ఆపి,మీ పార్టీలో జులుం చూపిస్తున్న వారి ఆగడాలను అరికట్టండి. భట్టిప్రోలు ఆర్యవైశ్యులపై ఆదా యపు పన్నుల,వాణిజ్య పన్నుల అధికారులతో దాడులు చేయిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని,గౌరవనీయులు అశోక బాబు అనటం ఆయన అజ్ఞానాన్ని తెలియపరుస్తున్నదని అన్నారు. అధికార పార్టీలో ఉన్నవారు బెదిరింపులు చేస్తారో, ప్రతిపక్షంలో ఉన్నవారు బెదిరిస్తారో కూడా తెలియని అయోమయ స్థితిలో,ఎన్నికలలో పోటీ చేసే అధికార పార్టీ అభ్యర్థి ఉండటం విచారకరమన్నారు.భట్టిప్రోలు లో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల స్వీట్ షాపులపై దాడులు చేయించి,పార్టీ మారమని బెదిరించిన చరిత్ర అధికార పార్టీ వారిదే నన్నారు.దేవాదాయ శాఖలకు చెందిన దుకాణాలను, పొలాలను అధికార పార్టీలో చేరకపోతే,రెన్యువల్ చేయబోమని, పార్టీ మారమని బెదిరించిన చరిత్ర అధికార పార్టీల వారిదేనని అన్నారు.గ్రామపంచాయతీ, మండల ఎన్నికల్లో అధికార బలుపు చూపించి ఎంతమంది అమాయకులను ప్రజలను బెదిరించి ఓట్లు వేయించుకున్న చరిత్ర ఎవరిదో అశోక బాబు తెలుసు కుని మాట్లాడితే బాగుంటుందని సాయిబాబా హితవు పలికారు.అక్రమ బెదిరింపులు,దాడులనుఎలా ఎదుర్కో వాలో మాకు తెలుసు, ఇంకో రెండు నెలల్లో అధికార పార్టీ అభ్యర్థులు తిరుగు తపాలో ప్రయాణం తప్పదని,ఆ సమయం కోసంప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. బెదిరించి,భయపెట్టి సభలకు తీసుకువచ్చిన జనం అందరూ మీ జనం అనుకుంటే పొరపాటేనని,ఈ ప్రభుత్వం వల్ల ప్రజలు ఎన్ని రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారో ఎన్నికలలో అర్థం అవుతుందని, నిత్యవసర సరుకుల ధరలు ఎన్ని రెట్లు పెరిగాయి,కరెంటు చార్జీలు ఎనిమిది సార్లు పెంచారు,బస్సు చార్జీలు మూడుసార్లు,పెట్రోల్, డీజిల్ ధరలు దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మద్యపాన నిషేధం అన్నారు,అధిక ధరలతో,కల్తీ మద్యంతో,ప్రజల సొమ్ములతో ఆడుకుంటున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అశోక్ బాబూ గారు మీరు పోరుబాట కార్యక్రమం గురించి సభలో ప్రస్తావనకు తెచ్చారు. భట్టిప్రోలు గ్రామంలో ఉపాధి హామీ పనులలో రూ 60లక్షలు, గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి కోట్లలో ఉందని సాయిబాబా ఈ సందర్భంగా తెలిపారు.తెలుగుదేశం ప్రభుత్వంలో రెండు విడతలుగా రూ 20 వేల చొప్పున గ్రూపుకు రెండు లక్షలు ఆర్థిక సహాయం, సభ్యులందరికీ సమన్యాయం జరిగిందన్నారు.కానీ వైయస్సార్ ఆసరా పథకం నాలుగు విడతల్లో 60 శాతం లబ్ది పొందితే, 40 శాతం బాకీలు కట్టి నష్టపోయారన్నారు. డ్వాక్రా గ్రూపుల రుణాలలో రూ 7 లక్షల వరకు 5 సంవత్సరాల పాటు వడ్డీ మాఫీ చేశార న్నారు.ప్రస్తుత ప్రభుత్వం గ్రూపు రుణాలలో రూ 3 లక్షల రుణాల వరకు మాత్రమే సున్నా వడ్డీ ఇచ్చి, నాలుగు సంవత్సరాలు దాచి పెట్టి,ఒక సంవత్సరం వర్తింప చేశారన్నారు. చంద్రన్న బీమా లో 18-70 వయసు లోపు కుటుంబ సభ్యులందరుకు భీమా వర్తింపు జరిగిందన్నారు.కానీ ఇప్పుడు కుటుంబ యజమానికి మాత్రమే గుర్తింపు చేస్తున్నారని ఆయన తెలిపారు.చంద్రన్న పెళ్లి కానుక ఐదు సంవత్సరాలు ఎస్సీ ఎస్టీలకు లక్ష, బీసీలకు 50వే లు, మైనార్టీలకు 75వే లు తెలుగుదేశం ప్రభుత్వం ఇవ్వగా,వైయస్సార్ పెండ్లి కానుక 2022-23 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు లక్ష 25 వేలు మాత్రమే ఇచ్చారన్నారు.అమ్ ఆద్మీ భీమా యోజన పథకం అసంఘటిత రంగ కార్మికులకు భీమా వర్తింప చేసే విధంగా సహజ మరణానికి 30వేలు,ప్రమాదం సంభవిస్తే రూ 75 వేలు తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తే, ఇప్పుడు ప్రభుత్వ ఆ పథకాల ఊసే లేదన్నారు. 9,10,ఇంటర్, ఐటిఐ విద్యార్థులకు స్కాలర్షిప్ కింద రూ 12వే లు ఇద్దరు పిల్లలకు వర్తింప చేయడం జరిగిందన్నారు.ఇప్పుడు ఎంతమందికి ఇస్తున్నారో మీరే తెలుసు కోవాలని సాయిబాబా అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు, నాయకులు య ర్రం శెట్టి కరుణ శ్రీనివాసరావు, ఎడ్ల జయాశీ లరావు, కనపర్తి సుందర్రావు, జంగం శాంసన్,డొక్కు శ్రీనివాసరావు,ఆదిన బసవపున్నయ్య,యార్లగడ్డ పాండు రంగారావు,తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.